ప్రజాశక్తి

శనివారం 14 జూన్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, నాయకులు

'కూటమి పాలన'పై
ప్రజల్లో అసంతృప్తి

- సూపర్ సిక్స్ హామీల అమలులో విఫలం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కూటమి ప్రభుత్వం పట్ల రాష్ట్ర ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి వ్యాఖ్యానించారు. శుక్రవారం నాడు సుందరయ్య భవన్‌లో కూటమి ఏడాది పాలనపై ప్రచురించిన బుక్‌లెట్‌ను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు, కార్యదర్శివర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, జీవీ.కొండారెడ్డి, సయ్యద్ హనీఫ్, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా సుపరిపాలన అందించినట్లు చెప్పుకుంటోందని, ప్రజలు అటువంటి సంతృప్తి వ్యక్తం చేయడం లేదని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. 56 శాతం ఓట్లతో అత్యధిక స్థానాలు దక్కించుకున్న టిడిపి మంచి సుపరిపాలన అందిస్తుందని ప్రజలు ఎదురుచూశారని తెలిపారు. కేంద్రంలో 400 సీట్లు ఆశించిన బిజెపి టిడిపి సీట్లపై ఆధారపడి పరిపాలన చేయవలసిన పరిస్థితిలోకి నెట్టబడిందని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రాష్ట్రానికి కావలసిన వనరులు రాబట్టుకోవడం, విభజన హామీలు అమలుకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రజలు భావించారని పేర్కొన్నారు. ఆచరణలో ఆ ప్రయత్నం జరగలేదన్నారు. సూపర్ సిక్స్ వంటి పథకాలు ఇంటింటికీ అమలు చేస్తామని హామీ ఇచ్చి టిడిపి భారీ మెజారిటీ సాధించిందని, గత ప్రభుత్వం కంటే అధిక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని ▶ 2లో

పార్టీల్లో పెడధోరణులు

- ఆనాడు వైసిపి.. నేడు తెలుగుదేశం..
- ప్రతిపక్ష నేతలకు పోటీ నిరసనలతో శాంతిభద్రతలకు విఘాతం కాదా?
- పరిస్థితి అదుపుతప్పి అల్లర్లకు దారితీస్తే జరిగే నష్టం ఆపగలరా?
- పోలీసుశాఖ కూడా ఆత్మపరిశీలన చేసుకుంటేనే భవిష్యత్‌కు గుణపాఠం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

– ఆనాడు చంద్రబాబు ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో యర్రగొండపాలెం వచ్చినప్పుడు ఆయన వెళ్లే మార్గంలోనే అప్పటి మంత్రి ఆదిమూలపు సురేష్ చొక్కా విప్పి వీరంగం చేశారు. వైసిపి కార్యకర్తలూ ధూంధాం చేశారు. రెండు గ్రూపుల మధ్య బాహాబాహీలు జరిగాయి. గొడవలకూ ఆ ఘటన దారి తీసింది. కేసులు యథాతథం.. ఈ సంఘటన వల్ల ఎన్నికల్లో ఎవరికి లాభం జరిగింది? ఎవరికి నష్టం జరిగిందో బోధపడింది.

– మొన్న పొదిలిలో అదే సీన్ రిపీట్ అయ్యింది. పొగాకు రైతుల సమస్యపై ప్రతిపక్ష నేత జగన్ పొదిలి వచ్చారు. ఆయన హెలికాప్టర్ దిగి వేలం కేంద్రానికి చేరుకునే మార్గంలో తెలుగు మహిళలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నల్ల బెలూన్లు ఎగురవేశారు. పోలీసులు రెండు గ్రూపులపై నిఘా పెట్టినా ఎక్కడోచోట రెచ్చగొట్టే సంఘటనలకు అవకాశం ఉంటుంది. ఇదే జరిగింది. కాన్వాయ్‌లోకి ఎవరో చెప్పులు.. రాళ్లు విసిరారు. రెండు పార్టీల కార్యకర్తలు, పోలీసులకు గాయాలయ్యాయి. రాజకీయంగా రగడ మొదలైంది. పోలీసులు అప్పట్లో ఏంచేశారో ఇప్పుడూ అదే చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టారు.

ఈ ఘటనలు దేనికి దారితీస్తాయి? జరగరానివి ఏమైనా జరిగితే మనకున్న పోలీసులు వాటిని అదుపు చేయగలరా? పరిస్థితి అదుపుతప్పి ఉద్రిక్తతలు.. అల్లర్లు జరిగితే వాటిని నియంత్రించగలమా? ▶ 2లో



కల్యాణ మహోత్సవం సందర్భంగా రథోత్సవంలో పాల్గొన్న ఎస్పీ దామోదర్

వైభవంగా నరసింహస్వామి కల్యాణం

- వేడుకల్లో పాల్గొన్న ఎస్పీ దామోదర్

మెయిన్ 6లో ▶

పాలుట్లలో పెద్దపులి

▶ 8లో

'కుప్పడం పట్టు చీర'కు
జాతీయస్థాయి గుర్తింపు

- ఒక జిల్లా ఒక ఉత్పత్తి కింద జాతీయ అవార్డు
- ఢిల్లీలో అవార్డు అందుకోనున్న కలెక్టర్ వెంకటమురళి

కుప్పడం పట్టుచీరలను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

చీరాల కుప్పడం పట్టు చీరలకు జాతీయ అవార్డు లభించనుంది. ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఒపి)కింద కుప్పడం పట్టు చీరలకు జాతీయ అవార్డును ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. జులై 14న న్యూఢిల్లీలోని ప్రగతి మైదానం భారత్ మండపంలో జాతీయ అవార్డుల ప్రదానోత్సవం జరుగునుందని ఆ ఉత్తర్వులలో పేర్కొంది. చీరాల కుప్పడం పట్టు చీరకు ప్రకటించిన జాతీయ అవార్డును బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి న్యూఢిల్లీలో అందుకోనున్నారు.

సంప్రదాయ మగ్గాలపై నేతన్నలు నేసిన చీరాల కుప్పడం చీరలకు మార్కెట్ లో ఇప్పటికే కొంత డిమాండ్ ఉంది. కేంద్ర ప్రభుత్వం తాజాగా జాతీయ అవార్డు ప్రకటించడంతో మరింత ప్రాచుర్యం పొందనుంది. దీంతో చేనేతల కష్టం ఇక ఫలించనుంది. జాతీయ మార్కెట్ లోనూ కుప్పడం చీరలు ప్రత్యేకతను సంతరించుకోనుంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో చీరాల కుప్పడంకు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించింది.

చేనేత వృత్తినే నమ్ముకుని వందలాది చేనేత కుటుంబాలు బాపట్ల జిల్లా చీరాల, పేరాలలో కొన్నేళ్లుగా జీవనం సాగిస్తున్నాయి. సంప్రదాయ మగ్గాలపై చేనేత కార్మికులు కష్టపడి నేసిన కుప్పడం చీరలకు ఒకప్పుడు ఎంతో డిమాండ్ ఉండేది. యంత్రాల జోరబాటుతో కుప్పడం చీరల ఉత్పత్తి సన్నగిల్లిందని కార్మికులు ఆందోళన చెందుతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో చేనేతల ఆశలు పునర్జీవం పోసుకున్నాయి. అలనాటి స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీజీ ఇచ్చిన పిలుపు అందుకున్న చీరాల పేరాల చేనేత కార్మికులు విదేశీ వస్త్రాలను వ్యతిరేకించడంలో ప్రధాన పాత్ర పోషించారు. నేత వస్త్రాల ఉత్పత్తులకు చీరాల ▶ 3లో

పార్టీల్లో పెడధోరణులు

(మొదటిపేజీ తరువాయి)

జరిగే నష్టాన్ని ఆపగలమా? అంచనా వేయగలమా? అనేది పార్టీలు ఆలోచించాలి. ఎవరు అధికారంలో వుంటే ఆ పార్టీ వ్యవహరించే తీరు ఆందోళన కలిగిస్తోంది. అప్పుడు అధికారంలో ఉన్నప్పుడు వైసిపి ఇదే తప్పిదం చేయగా.. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ కూడా అదే బాటను ఎంచుకుందనే విమర్శలు రాజకీయవర్గాల నుంచి వినిపిస్తున్నాయి.

రాజకీయ ప్రయోజనాలు అనే దాని కంటే ప్రతిపక్ష పార్టీలు ప్రస్తావించే సమస్యలను పరిష్కారం చేయలేనప్పుడు పాలకపక్షం ఇలాంటి పెడధోరణులకు పోతుందనే విశ్లేషణలు ఉన్నాయి. సమస్యను పక్కదారి పట్టించడానికే ఈ చర్యలు దోహదపడతాయి. దాని వల్ల ఎవరికి నష్టం? ఎవరికి లాభం? అనేది భవిష్యత్‌లో తేలుతుంది. ఎందుకంటే అలాంటి రెచ్చగొట్టే కార్యక్రమాలు నిర్వహించిన పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పారని గమనించాలి. పొదిలిలో తెలుగు దేశం పార్టీ తరుపున చేపట్టిన నిరసనలు ఉద్రిక్తతలకు దారితీశాయి. పోలీసులు అతికష్టం మీద వాటిని అదుపు చేయగలిగారు. జగన్ వెళ్లే మార్గంలో పక్కనే మహిళలు నిలబడి నిరసనలు తెలిపారు. ఆ క్షణంలో ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ అందరిలోనూ కలిగింది. పోలీసులకూ సవాలుగా మారాయి. జరిగిన సంఘటన, తర్వాత ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం.. తర్వాత ఏకపక్షంగా కేసులు నమోదు చేయడం సహజంగా జరిగిపోయే పరిణామాలే. అయితే ఈ తరహా పోటీ కార్యక్రమాలకు పార్టీల నుంచి సంకేతాలు వస్తున్నాయా? లేక దిగువస్థాయిలో నేతలే ప్రోత్సహిస్తున్నారా? అనేది చూస్తే పార్టీలకు తెలియకుండా ఏమీ జగరదనే చర్చ సాగుతోంది. ఎందుకంటే జగన్ పర్యటనకు మూడు రోజులు ముందే తెలుగు దేశం పార్టీ మహిళలతో నిరసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. అనుకున్న ప్లాన్ ప్రకారం నిరసనలు చేపట్టారు. ఈ కార్యక్రమం వల్ల ఇబ్బందులు వస్తాయని వైసిపి అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ముందు గానే ఎస్పీ దామోదర్ దృష్టికి తీసుకుపోయారు. ఆయన వీటిని నిలువరించలేక పోయారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం నుంచి ఈ కార్యక్రమానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారా? లేక స్థానిక ఎమ్మెల్యే చొరవతో చేపట్టారా? అనే దానిపైనా స్పష్టత లేదు. జిల్లా మంత్రి డోలా దృష్టిలో ఉందా? పార్టీ నేతలకు ముందుగానే పొదిలిలో పోటీగా నిరసన చేపట్టే అంశం తెలుసా? అనేదీ ఆలోచించాలి. తెలిసే చేస్తే ఈ ధోరణిపై ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. గతంలో చంద్ర బాబు రాక సమయంలో అప్పటి మంత్రిగా ఉన్న సురేష్ చేసిన వ్యవహారంపై అప్పట్లో తెలుగుదేశం నేతలు తీవ్రంగా స్పందించారు. ఇప్పుడూ వైసిపి నేతలు అదే తీరున స్పందించారు. మార్కాపురం వైసిపి ఇన్‌ఛార్జి అన్నా రాంబాబు స్పష్టంగా మాట్లాడారు. గతంలో మా పార్టీ చేసిన తప్పిదాలే మీరూ చేస్తే ఎలా అని ప్రశ్నించారు. అప్పట్లో మా వాళ్లు అలా చేస్తే తాను ఖండించానని, ఇప్పుడు మీరు అధికారంలోకి వచ్చాక ఆ తప్పులనే చేస్తే ఉపయోగం ఏముందని నిలదీశారు. ఆయన మాటల్లో మీకూ, మాకూ తేడా ఏముందనే భావన కనిపించింది. ఉద్రిక్తతలకు తావిచ్చింది తెలుగుదేశం పార్టీయేనని వైసిపి పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి ఆరోపించారు. రెచ్చగొట్టే చర్యలకు దిగారని, కార్యక్రమాన్ని డైవర్ట్ చేసేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. దాడులకు బాధ్యులుగా ఏకపక్షంగా తమపైనే కేసులు బనాయించడాన్ని ఆయన ఖండించారు. పోలీసులు డ్రోన్ విజువల్స్ పేరుతో కొందరు వైసిపి యాక్టివ్ కార్యకర్తలపై కేసులు బనాయించారు. ఈ పరిణామాలు కూడా గ్రామాల్లో ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి. ఈ వ్యవహారాల వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందనే ఆలోచన కూడా ఎవరూ చేయడం లేదు. గ్రామాల్లో కక్షలు కార్పణ్యాలకు ఇలాంటి సంఘటనలు కీలకంగా పనిచేస్తాయి. ఏదో జరిగిన రోజు ఆలోచించే కంటే అలాంటి వాటికి అవకాశాలు ఎవరు కల్పిస్తున్నారన్నదే ఆలోచించాలి. పార్టీల్లో ఈ తరహా పెడధోరణులు భవిష్యత్ రాజకీయాలకు ప్రమాదకరం. యువతను రెచ్చగొట్టే రాజకీయాల వైపు నెడతాయి. గొడవల్లో యువతే కీలకంగా ఉంటుంది. వీరి భవిష్యత్ కూడా కేసులతో బుగ్గికానుంది. పార్టీలతో పాటు పోలీసు శాఖ కూడా వీటిపై ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన తరుణం ఇది. ఇలాంటి పోటీ నిరసన కార్యక్రమాలకు అనుమతిస్తే వాటిని అదుపు చేయగలిగే సత్తా తమకు ఉందా? అనే కీలక అంశంపై పోలీసులూ సీరియస్‌గా ఆలోచించాలి. సీనియర్ అధికారిగా ఉన్న ఎస్పీ దామోదర్ కూడా ఈ విషయంలో కొంత తడబాటుకు గురయ్యారా? అనే ఆలోచన వస్తోంది. ఇరు పార్టీలకు ఏం చెప్పాలో ఆయనకూ ఓ దశలో అర్థం కానందున వెనుకాముందూ తర్జనభర్జనకు గురయ్యారని సమాచారం. అక్కడ ఏం జరుగుతుందో ముందుగానే ఆలోచించాలి. అంచనా వేయాలి. నిర్ణయాల్లో కఠినంగానే ఉండాలి. భవిష్యత్‌లోనైనా ఇలాంటివాటికి పోలీసులు ఎవరు అధికారంలో ఉన్నా అనుమతించకూడదన్నది సమాజహితంగా భావించాలి.

ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A. No:1500/2024

A.S.No: /2024

బజాజ్ అలియాన్స్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్. జి.ఇ. ప్లాజా. ఎయిర్ పోర్టు రోడ్, యరశాడ పూణే - 411006, రిప్రజెంటెడ్ బైఇట్ సిఇఒ/బ్రాంచి మేనేజర్, ఒంగోలు ... పిటీషనరు

వర్సెస్

రేష్ ఫైనాన్సియల్ సొల్యూషన్స్ యం.యం.రోడ్ ఒంగోలు. రిప్రజెంటెడ్ బైఇట్స్ మేనేజింగ్ పార్టనర్ ఎస్‌కె. ఫాతిమా, ఒంగోలు .. రెస్పాండెంటుటు

రేష్ ఫైనాన్సియల్ సొల్యూషన్స్ యం.యం.రోడ్ ఒంగోలు. రిప్రజెంటెడ్ బైఇట్స్ మేనేజింగ్ పార్టనర్ ఎస్‌కె. ఫాతిమా భర్త: ఇమామ్‌బాషా, డోనెం : 298(బి), విన్నకోటవారివీధి, ఒంగోలు టౌన్, ప్రకాశంజిల్లా

నోటీసు

పై తెలిపిన కోర్టువారు ఎదుట పై తెలిపిన పిటీషనరు, పై తెలిపిన నంబరు పిటీషన్నుయందు ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి **OS No: 391/2012** దావాలో తేది : 01-04-2024 పాస్‌చేసిన డిక్రీ జడ్జిమెంటును సెట్ ఎసైట్ చేసి దావాను డిస్మిస్ చేయమని అప్పీలు దాఖలు చేయగా, అప్పీలు దాఖలు చేయటలో 129 రోజులు ఆలస్యం జరిగినందున సదరు ఆలస్యంను క్షమించమని అప్పీలును నంబరు చేయించమని దాఖలు చేయగా కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం తేది : 20-06-2025కి వాయిదా వేసియున్నారు. ఇందువిషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలున్ననూ పై తెలిపిన కోర్టువారి ఎదుట తేది : 20-06-2025న ఉదయం 10.30గం.లకు హాజరు పడిమనవి చేసుకొనవలెను. లేని యెడల మీపరోక్షమందు పిటీషన్లు తీర్మానించెదరు. అని తెలుపడమైనది.

మన్నెం సురేష్‌కుమార్
పిటీషనరు తరపు అడ్వకేట్,
ఒంగోలు.

CHANGE OF NAME & DOB

I, **K RATHNA** wife of G.No. **179010X**, Rank: PNR Name: **BORRA SANJIVA RAYUDU**, R/o, REDDICHERLA - Village, REDDICHERLA - Post, KOMAROLU Mandal, PRKASAM District, A.P, do hereby declare that I have changed my Name from **K RATHNA** to **BORRA RATHNA**, and modified wrong date of birth from **15-02-1988** to **14-02-1986** vide affidavit on Dated 17-05-2025.

'కూటమి' పాలనపై ప్రజల్లో అసంతృప్తి

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలు విశ్వాసం పెంచుకున్నట్లు తెలిపారు. అయితే ఆచరణలో ఆ ప్రయత్నం చేయకపోవడం వల్ల ప్రజల విశ్వాసాన్ని పొందలేక పోయినట్లు పేర్కొన్నారు. కూటమి రాష్ట్ర ప్రజల విశ్వాస్వాన్ని దెబ్బతీసిందన్నారు. రైతు భరోసా ఇస్తామన్న హామీ నెరవేర్చలేదని పేర్కొన్నారు. 60 శాతం పైగా ప్రజలు ఆధారపడిన వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసి సంపదను ఎలా సృష్టిస్తారని ప్రశ్నించారు? వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులు కల్తీ విత్తనాల కంపెనీల చేతుల్లో మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాలు, పురుగుమందులు సబ్సిడీకి అందించలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. పొగాకు కొనుగోలు జరగక, రైతుకు గిట్టుబాటు ధర లభించక ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బర్లీ పొగాకుకు సరైన గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. రాష్ట్రంలో సమగ్ర వ్యవసాయ విధానాన్ని ప్రభుత్వం దెబ్బతీసినట్లు విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాల్లో ఆడబిడ్డ పథకం 18 ఏళ్ల పైబడి 50 ఏళ్ల లోపు వయోజన మహిళలకు ఆర్థికసాయం రూ.1500 ఇస్తామని అమలు చేయలేదని, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు గృహిణులకు ఆర్థిక స్వావలంబన అందించినట్లు కూటమి ప్రభుత్వం అందజేస్తుందని నమ్మారన్నారు. కాగా చంద్రబాబు పి-4 పేరుతో ఎవరికైతే ఈ పథకం అవసరమో అటువంటి వారికి అమలు చేస్తామని మాటమార్చటం మాట తప్పడం కాదా.? అని ప్రశ్నించారు.

2014లో ఇదే ప్రభుత్వం డ్వాక్రా రుణాలు రద్దు హామీ నెరవేర్చక పోవడంతో డ్వాక్రా మహిళల ఆగ్రహానికి గురైన అంశాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేటికీ వయోజన మహిళలు ఈ పథకం కోసం ఎదురుచూస్తున్నారని, పి-4 పేరుతో కార్పొరేట్ కంపెనీలు ఇచ్చే దయాదాక్షిణ్యాలపై ఆధారపడేలా చేసే ప్రక్రియను చేపట్టడం మహిళలను మరోసారి మోసగించడమేనని ఆరోపించారు. లక్షలాది ఉద్యోగాలు అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం లక్షల మందిని ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా వీటన్నింటిపై దృష్టి సారించి, మహిళలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి మాబు తదితరులు మాట్లాడారు.

CHANGE OF NAME

I, **SALONI BONIGALA** (Old name), W/o **Bonigala Bhanuraju** M/o **Bonigala Manogna moses** R/o.D.No.5-246, Ambedkar Nagar, Chinaganjam Village & Mandal, Bapatla District, Andhra Pradesh, Pin-523135, India. I, have Changed my name as **NUKATHOTI SALOMI** (New Name) W/o **Bonigala Bhanuraju** Hereafter my name is known as **NUKATHOTI SALOMI** (New Name) W/o **Bonigala Bhanuraju**

CHANGE OF SURNAME

I, **SALONI BONIGALA** (Old name), W/o **Bonigala Bhanuraju** M/o **Bonigala Manogna moses** R/o.D.No.5-246, Ambedkar Nagar, Chinaganjam Village & Mandal, Bapatla District, Andhra Pradesh, Pin-523135, India. I, have Changed MY Surname as **NUKATHOTI** Now my name as **NUKATHOTI SALOMI** W/o **Bonigala Bhanuraju** Hereafter my name is known as **NUKATHOTI SALOMI** W/o **Bonigala Bhanuraju**

పత్రికా ప్రకటన

ఇందుమూలంగా మీకు తెలియజేయడమేమనగా ది.30-5-2025వ తేదీన ఉదయం 10 గంటల సమయంలో కారుమంచి సారాంబి, భర్త: సుభాని అను ఆమె మార్కాపురం పట్టణంలోని ఇల్లు మారు సమయంలో ఆమెకు సంబంధించిన ఇంటి ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. రిజిష్టర్ డాక్యుమెంట్ నెం: 5318/2020. ఈ నెంబర్ గల డాక్యుమెంటు మిస్ అయినది. కావున మార్కాపురం పట్టణ ప్రజలకు తెలియజేయడమేమనగా మీకు సదరు డాక్యుమెంటు దొరికినయెడల కారుమంచి సారాంబి, భర్త: సుభాని, జగదీశ్వరి థియేటర్ సెకండ్ లైన్, మార్కాపురం వారికి అందజేయవలసిందిగా ప్రార్థించుచున్నాను.

ప్రకటన

అసిస్టెంట్ రిజిష్టర్ ఆఫ్ చిట్స్, ఒంగోలు వారు తెలియజేయునది ఏమనగా, అప్లికేషన్ ఫర్ ఎఫ్‌డి.ఆర్ రిలీజ్ Commencement నెం: 13/2016. పున్నమి చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, దర్శి సంస్థ నందు 13-06-2016నగ్రూప్ కోడ్- పిడిటిబి 01 పిఎస్‌ఓ నెం:13/2016.రూ.1,50,000/-లు (లక్షా యాభై వేలు రూపాయలు) చిట్ గ్రూప్ ప్రారంభించి యున్నారు. ఈ గ్రూప్‌కి సంబంధించి చందా దారులుగా చేరియున్న చందాదారులు, చిట్ పాడుకొని డబ్బులు తీసుకొని వారు, మరియు చందాదారులుగా ఉండి, చిట్ పాడుకోకుండయున్న సభ్యులు, డబ్బులు రానివారు మాకు 14-06-2025 అనగా ఈ రోజు నుండి స్వయముగా హాజరై పదిహేను రోజులు వ్యవధిలో రవిప్రియమాల్ ప్రక్కన, జిల్లా రిజిస్ట్రార్ ఒంగోలు వారికి, తెలియపరచ వలసినదిగా కోరు చున్నాము.

ఇట్లు
అసిస్టెంట్ రిజిస్ట్రార్
ఒంగోలు.

ప్రకటన

అసిస్టెంట్ రిజిష్టర్ ఆఫ్ చిట్స్, ఒంగోలు వారు తెలియజేయునది ఏమనగా, అప్లికేషన్ ఫర్ ఎఫ్‌డి.ఆర్ రిలీజ్. Commencement నెం: 32/2016. పున్నమి చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, దర్శి సంస్థ నందు 09-12-2016నగ్రూప్ కోడ్- పిడిటిబి 02 పిఎస్‌ఓ నెం: 32/2016. రూ. 1,50,000/-లు (లక్షా యాభైవేలు రూపాయలు) చిట్ గ్రూప్ ప్రారంభించి యున్నారు. ఈ గ్రూప్‌కి సంబంధించి చందా దారులు గా చేరియున్న చందాదారులు, చిట్ పాడుకొని డబ్బులు తీసుకొని వారు, మరియు చందాదారులుగా ఉండి, చిట్ పాడుకోకుండయున్న సభ్యులు, డబ్బులు రానివారు మాకు 14-06-2025 అనగా ఈ రోజు నుండి స్వయముగా హాజరై పదిహేను రోజులు వ్యవధిలో రవిప్రియమాల్ ప్రక్కన, జిల్లా రిజిస్ట్రార్ ఒంగోలు వారికి, తెలియపరచ వలసినదిగా కోరు చున్నాము.

ఇట్లు
అసిస్టెంట్ రిజిస్ట్రార్
ఒంగోలు.

ప్రకటన

అసిస్టెంట్ రిజిష్టర్ ఆఫ్ చిట్స్, ఒంగోలు వారు తెలియజేయునది ఏమనగా, అప్లికేషన్ ఫర్ ఎఫ్‌డి.ఆర్ రిలీజ్. Commencement నెం: 05/2016. పున్నమి చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, దర్శి సంస్థ నందు 18/03/2016న గ్రూప్ కోడ్- పిఎంఎంఎఫ్ 04 పిఎస్‌ఓ నెం:05/2016. రూ. 5,00,000/-లు (ఐదు లక్షల రూపాయలు) చిట్ గ్రూప్ ప్రారంభించి యున్నారు. ఈ గ్రూప్‌కి సంబంధించి చందా దారులుగా చేరియున్న చందాదారులు, చిట్ పాడుకొని డబ్బులు తీసుకొని వారు, మరియు చందాదారులుగా ఉండి, చిట్ పాడుకోకుండయున్న సభ్యులు, డబ్బులు రానివారు మాకు 14-06-2025 అనగా ఈ రోజు నుండి స్వయముగా హాజరై పదిహేను రోజులు వ్యవధిలో రవిప్రియమాల్ ప్రక్కన, జిల్లా రిజిస్ట్రార్ ఒంగోలు వారికి, తెలియపరచవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు
అసిస్టెంట్ రిజిస్ట్రార్
ఒంగోలు.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No:65/2023.

O.S.No:171/2020.

కొనతం వెంకటేశ్వర్లు ...డి.హెచ్.ఆర్.

వర్సెస్

చుండూరి సుబ్బారావు వగైరాలు ...జె.డి.ఆర్స్

నోటీసు

1.చుండూరి అరుణమ్మ -జె.డి.ఆర్.నెం.2. భర్త సుబ్బారావు

2. చుండూరి కృష్ణ చైతన్య- జె.డి.ఆర్.నెం.3, తండ్రి సుబ్బారావు, ఇరువురు ఉప్పలపాడుగ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు E.P. No:65/2023లో మీనోటీసు నిమిత్తం తేదీ:27-06-2025కువాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టులో ఉదయం గం.10:30ని.లకు హాజరై సంజాయిషి చెప్పుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానం జరిగిందని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది :27-06-2025

ఇట్లు
గంగవరపు శ్రీనివాసులు,
డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9494910630.

గ్రామపంచాయతి కార్యాలయము

పూసపాడు ఇంకొల్లు మండలం బాపట్ల జిల్లా

ఆర్.ఓ.సి.నెం:5/2025 **టెండరు ప్రకటన** **తేది:12-06-2025**

ఇంకొల్లు మండలం పూసపాడు గ్రామపంచాయతికి2025-26 సంవత్సరంనకు అవసరమైన, పారిశుధ్య, PWS,విధ్యుత్, స్టేషనరీ సామాన్లు మరియు ఇతర సామాగ్రి సప్లైచేయుటకు మరియు తేది : 01-07-25నుండి తేది:30-06-2026 వరకు కాంట్రాక్ట్ పద్దతిపై టర్న్ కాక్ ఒక్కరు,స్విపర్లుగా ఇద్దరు పని చేయుటకు తేది:19-06-2025 మద్యాహ్నం గం.12.00 లకు స్టీల్డు టెండర్లు ఈక్రింది సంతకము దారు చేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడును ఆదేరోజు మద్యాహ్నం గం.12.30ని.లకు హాజరైన టెండరు దార్లు సమక్షంలో టెండర్లు తెరవబడును.నిర్ణీత ధరావత్తు చేల్లించి సదరు రశీదును టెండరు షెడ్యూలకు జతపరచవలెను .మిగిలిన వివరములు ఈకార్యాలయ పనివేళలయందు అడిగి తెలుసుకొనవలెను .

వ.నెం	టెండరు వివరము	దరావత్తు
1	2025-26సం.నకు పారిశుధ్య సామాన్లు సప్లైచేయుట	రూ.500/-లు
2	2025-26సం.నకు PWS సామాన్లు సప్లైచేయుట	రూ.200/-లు
3	2025-26సం.నకు విధ్యుత్ సామాన్లు సప్లైచేయుట	రూ200/-లు
4	2025-26సం.నకు స్టేషనరీ సామాన్లు సప్లైచేయుట	రూ.200/-లు
5	తేది 01-07-25నుండి తేది 30-06-2026 వరకు కాంట్రాక్ట్ పద్దతిపై టర్న్ కాక్ ఒక్కరు పని చేయుటకు	రూ.100/-లు
6	తేది 01-07-25నుండి తేది:30-06-2026 వరకు కాంట్రాక్ట్ పద్దతిపై స్విపెర్లుగా ఇద్దరు పని చేయుటకు ఒకొక్కరికి టెండరు దరావత్తు	రూ.100/-లు

గమనిక :1) ఏకారణము తెలుపకయే టెండరు రద్దు చేయుటకు ,వాయిదా వేయుటకు పంచాయతీకార్యదర్శికి అధికారము కలదు

2)గ్రామపంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి బిల్లులు చెల్లించబడును

3) టెండరు దారుడు GST నెంబరు కలిగి యుండవలెను టెండరు షెడ్యూలుకు జతపరచవలెను

4) టెండరు షెడ్యులు ఓకటికి రూ.50/-లు చెల్లించవలెను .

సం// **వి.శ్రీనివాసరావు**
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతి,పూసపాడు

కార్యకర్తలపై కేసులు అన్యాయం

వైసిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

ప్రజాశక్తి-దర్శి

పొదిలిలో ఇటీవల మాజీ ముఖ్యమంత్రి జగన్ పర్యటన సందర్భంగా చెప్పులు, రాళ్ళు విసిరిగిన టిడిపి కార్యకర్తలను వదిలిపెట్టి తమ కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెట్టి జైలు పంపడం అన్యాయమని దర్శి ఎమ్మెల్యే, వైసిపి అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. దర్శి సబ్‌జైల్‌లోఉన్న వైసిపి కార్యకర్తలను ఆ పార్టీలు నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పొగాకు రైతుల సమస్యలు తెలుసుకొని వారికి అండగా నిలిచేందుకు పొదిలి విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా టిడిపి నాయకులు దురుద్దేశంతో నిరసన ప్రదర్శన చేసి తమ ర్యాలీపై చెప్పులు,రాళ్ళు వైసిపి కార్యకర్తలను గాయపరిచినట్లు తెలిపారు. ప్రభుత్వ పెద్దల ఒత్తిడితో నిందితులపై మీద కేసులు పెట్టకుండా తమ కార్యకర్తల మీద కేసులు పెట్టడం ఎంతవరకూ సమంజసమని ఆయన ప్రశ్నించారు. జగన్ ప్రభంజనం చూసి కూటమి ప్రభుత్వం ఏమి చేయాలో అర్థం కాక ఇలా కేసులు తప్పుడు పెట్టి తమ కార్యకర్తలను వేధించడం ఏంటని ప్రశ్నించారు.జైలులో ఉన్న కార్యకర్తలకు ధైర్యం చెప్పి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మనో ధైర్యంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, వైసిపి మార్కాపురం నియోజక వర్గ ఇన్‌ఛార్జి అన్నా వెంకటరాంబాబు,వైసిపి కనిగిరి ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బూచేపల్లి, అన్నా రాంబాబు

తహశీల్దారుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

తహశీల్దారుకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-మద్దిపాడు

మద్దిపాడు తహశీల్దారు వేమూరి ఆదిలక్ష్మిని టిడిపి నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తహశీల్దారును కలిసిన వారిలో మాజీ సర్పంచి ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, అడకా స్వాములు, రైతు నాయకులు రావి ఉమామహేశ్వరరావు, వెల్లంపల్లి సర్పంచి అనీల్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ముత్తనపల్లి రామలింగం, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు రెబ్బవరపు ప్రభాకర్, నాయకులు రావి నరసింహారావు, పారా నరసింహారావు,పోకూరి శ్రీనివాసరావు, వెల్చుల నాగరాజు, నాయకులు దుడ్డుకూరి డేవిడ్, శివ తదితరులు ఉన్నారు.

కొనకనమిట్ల ఎఒగా ప్రకాష్‌రావు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

కొనకనమిట్ల ఎఒగా ప్రకాష్‌రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన పిసిపల్లి మండలంలో ఎఒగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ ఎఒగా పని చేసిన పసన్న రంగలక్ష్మి బదిలీపై మార్కాపురం ఏడీ కార్యాలయానికి వెళ్లారు.

దర్శి ఎఒగా రాధ

ప్రజాశక్తి-దర్శి

దర్శి మండల వ్యవసాయ శాఖ అధికారిగా కె.రాధ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె పామూరు మండల వ్యవసాయ శాఖ అధికారిగా పని చేస్తున్న బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా రాధ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత ఉన్న రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాలలో ఇకెవైసి చేయించుకోవాలన్నారు.

హెచ్‌ఎంపాడు ఎఒగా రవికుమార్

ప్రజాశక్తి- హనుమంతునిపాడు

హనుమంతునిపాడు ఎఒగా .రవికుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం ఎఒగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ అర్హుల జాబితా సచివాయాలల్లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.రైతుల జాబితాలో తమ పేర్లను చూసుకొని రైతు సేవ కేంద్రంలో ఇకెవైసి చేయించుకోవాలన్నారు.

వ్యవసాయ శాఖ అధికారికి అభినందనలు

ప్రజాశక్తి- కనిగిరి

కనిగిరి ఎఒగా షేక్ జైనులాబ్దీన్ బాధ్యతలు చేపట్టారు. ఈయన పొదిలి ఎఒగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయకులు, ఎంపీఈవోలు శుక్రవారం మర్యాదపూర్వ కలిసి పూలమాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఎఒను సత్కరించిన వారిలో గ్రామ వ్యవసాయ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకట సుబ్బయ్య, కనిగిరి మండల వ్యవసాయ సహాయకుల అధ్యక్షుడు గొర్రె వెంకట సుబ్బారావు,వ్యవసాయ విస్తరణ అధికారి లెక్కల మాల్యాద్రి రెడ్డి, సిబ్బంది ఎన్. రాజేష్, టి.రాజశేఖర్, వి.భరత్, యు.కిషోర్, వై.తిరుపతి రెడ్డి, షేక్ మహబూబ్ పార్రీ, నజ్మ, షబానా, ఆసిఫా, నవ్య భారతి, హసీనా, స్వర్ణ, సరస్వతి,హబీబ్ జిలాని ఉన్నారు.

ఎఒను అభినందిస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది

అవకతవకలకు పాల్పడితే చర్యలు : తహశీల్దారు

ప్రజాశక్తి-కొండపి

మధ్యాహ్న భోజన పథకంలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని తహశీల్దారు ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని వెన్నూరు జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి తహశీల్దారు భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 రామారావు, ఆర్‌ఐ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయురాలు భారతి, సిఆర్‌ఎంటి బ్యూలా రాణి, పాఠశాల సిబ్బంది, మోడల్ స్కూల్ పిఎస్ హెచ్‌ఎం మాల్యాద్రి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని రుచి చూస్తున్న తహశీల్దారు

'కుప్పడం పట్టుచీర'కు జాతీయస్థాయి గుర్తింపు

(మొదటిపేజీ తరువాయి)

క్షీరపురిగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ ఏడాది జనవరి 9వ తేదీన కేంద్ర బందం సభ్యులు ఇష్ దీప్, డాక్టర్ దివ్యడింగ్రా క్షేత్రస్థాయి పరిశీలనపై బాపట్ల జిల్లా చీరాలలో పర్యటించారు. కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కుప్పడం చీరల ప్రదర్శనను కేంద్ర బందం సభ్యులు, జిల్లా కలెక్టర్ కలిసి పరిశీలించారు. ఆ సమయంలోనే చీరాలలో చేనేత వస్త్రాలైన కుప్పడం చీరల ఉత్పత్తులు, అమ్మకాలు, చేనేత కార్మికుల జీవన స్థితిగతులపై కేంద్ర బందానికి కలెక్టర్ నివేదిక అందజేశారు. పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం చీరాల కుప్పడం చీరలకు ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఒపి)కింద గుర్తింపునిస్తూ జాతీయస్థాయి అవార్డును ప్రకటించింది. జాతీయస్థాయి అవార్డును జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి జులై 14వ తేదీన అవార్డును అందుకోనున్నారు.

గమళ్లపాలెంలో 'టిబి ముక్త'

ప్రజాశక్తి- కొత్తపట్నం

కొత్తపట్నం మండలం ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపరిధిలోని గమళ్లపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్ర మాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయవ్యాధి మరియు లెప్రసీ అధికారి డాక్టర్ శ్రీవాణి, ఈత ముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ నవ్యారెడ్డి, గమళ్ల పాళెం సర్పంచి భర్త బలగాని నారాయణ , గ్రామస్తులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

రహమంత్‌బాషాకు నివాళి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

కొనకనమిట్ల మండలం గరిమెనపెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి బికారి రహమత్‌బాషా (46) గుండెపోటుతో గురువారం రాత్రి మృతి చెందాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న ఎంపిడిఒ ఈశ్వరమ్మ, ఇఒఆర్‌డి శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శులు,నాయకులు శుక్రవారం రహమత్ బాషా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

హత్య కేసు కొట్టివేత

ప్రజాశక్తి-మార్కాపురం

మహిళ హత్య కేసును కొట్టివేస్తూ మార్కాపురం ఆరో అదనపు జిల్లా జడ్జి ఎం. శుభవాణి శుక్రవారం తీర్పునిచ్చారు. వివరాలు ప్రకారం.. నాగెళ్ల సౌజన్యకు మార్కాపురానికి చెందిన వంగూరి చెన్నయ్యతో 20 ఏళ్ల క్రితం వివాహమైంది. వారికి పాప, బాబు సంతానం. సౌజన్య తమ నివాసానికి సమీపంలోని విశ్వశాంతి పబ్లిక్ స్కూల్‌లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. కొంతకాలం తరువాత భార్యాభర్తల మధ్య సఖ్యత కొరవడింది. సౌజన్యపై చెన్నయ్య అనుమానం పెంచుకున్నాడు. ఇదే క్రమంలో మద్యానికి బానిసగా మారాడు. తాగొచ్చి సౌజన్యను నిత్యం మానసికంగా, శారీరకంగా వేధించేవాడు. ఈ క్రమంలో 2018 ఏప్రిల్ 25న చెన్నయ్య సౌజన్యతో గొడవకు దిగాడు. భయపడిన సౌజన్య అత్త రూతమ్మ, మరిది జాన్, తోడి కోడలు లక్ష్మీదేవి వద్ద వెళ్లింది. ఆరోజు రాత్రి అందరూ కలిసి మిద్దెపై నిద్రించారు. చెన్నయ్య మాత్రం సౌజన్యను కడతేర్చాలని కర్రతో మిద్దెపైకి చేరుకున్నాడు. నిద్రిస్తున్న సౌజన్య తలపై కర్రతో కొట్టారు. అందరూ నిద్ర లేచి ఏదో జరిగిందని కేకలు వేయడంతో చెన్నయ్య పారిపోయాడు. తీవ్రంగా గాయపడిన సౌజన్యను కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సౌజన్య మృతి చెందింది. మృతురాలి తల్లి నాగెళ్ల విమలమ్మ మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు హత్య కేసుగా చేశారు. ఈ కేసులో సాక్షులను విచారించగా నేరం రుజువు కాకపోవడంతో కేసును కొట్టివేస్తూ జిల్లా జడ్జి శుభవాణి తీర్పు వెల్లడించారు.

వివాహితపై అత్యాచారయత్నం

ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

ప్రజాశక్తి - పొన్నలూరు

వివాహితపై అత్యాచారయత్నానికి ప్రయత్నించగా ఆమె కేకలు వేయడంతో నిందితులు పరారీ అయిన ఘటన ఆలస్యంగా వెలుచూసింది. ఈ ఘటన ఈ నెల 11న పొన్నలూరు అంబేద్కర్ నగర్‌లో చేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం... అంబేద్కర్ నగర్‌కు చెందిన యువతికి చీరాల ప్రాంతానికి చెందిన వ్యక్తితో గతంలో వివాహమైంది. వారి మధ్య మనస్పర్ధలు వచ్చాయి. దీంతో ఆమె తన ఏడేళ్ల కుమార్తెతో కలిసి పొన్నలూరులోని తమ తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. చిన్న, చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. ఈ నెల 11న ఇంట్లో నిద్రిస్తుంది. తెల్లవారు జామున అదే కాలనీకి చెందిన లేళ్లపల్లి ప్రసాద్, చందు ఆమె ఇంటి వద్దకు వచ్చారు. ఆమె నిద్రిస్తున్న విషయాన్ని గుర్తించి అదే అదనుగా భావించి అత్యాచారయత్నానికి యత్నించారు. దీంతో ఆమె పెద్దగా కేకలు వేయడంతో ఇరుగు పొరుగు వారు రావడానికి గమనించిన ప్రసాద్ , చందు అక్కడ నుంచి పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ అనూక్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-కనిగిరి

33కెవి విద్యుత్ లైన్‌కు మరమ్మతులు, మరియు మెయింటెన్స్ పనులు దృష్ట్యా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఎఇ డి. నవీన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అజీస్‌పురం సబ్ స్టేషన్, పునుగోడు సబ్ స్టేషన్,తాళ్లూరు సబ్‌స్టేషన్, గుడిపాడు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన తెలిపారు.

కొత్తపట్నం : కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామంలోని 33 /11 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఈతముక్కల గ్రామంలోని గృహ, వ్యవసాయ విద్యుత్, ఆక్వా కల్చర్ సర్వీసులు, సంకువాని గుంటలో గృహ సర్వీసులకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఎఇ తెలిపారు వినియోగ దారులు విద్యుత్ సిబ్బందితో సహకరించాలన్నారు.

రూ.400 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి - రేపల్లె

నియోజకవర్గ ప్రజలకు అనగాని సత్యప్రసాద్ ఒక భరోసా. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం తన ప్రధాన కర్తవ్యమని భావించి అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. వరుసగా మూడు సార్లు శాసన సభ్యులుగా ఎన్నికై ప్రజలు మన్ననలు పొందారు. 2014 ఎన్నికల్లో తొలి సారి ఎన్నికై అప్పటివరకు నియోజకవర్గానికి ఎవ్వరూ చేయని అభివృద్ధిని పరిచయం చేశారు. ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. 2019 ఎన్నికల్లో విజయం సాధించి ప్రతిపక్షంలో ప్రజలకు అండగా ఉండి అభివృద్ధి చేశారు. 2024 ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించి రెవెన్యూ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి నేటి వరకు రూ.400 కోట్ల నిధులతో అభివృద్ధికి బాటలు వేశారు. ప్రజలు తన కుటుంబ సభ్యులుగా భావించి పాలనలో పారదర్శకత, సంక్షేమంలో న్యాయబద్ధత, ప్రజలతో చక్కటి మమకారం కలిగి ఉండటం మంత్రి అనగాని సత్య ప్రసాద్ నాయకత్వ లక్షణాలుగా నిలుస్తున్నాయి. మంత్రిగా ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని పరిశీలిస్తే 395మంది లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ కింద రూ.5.32 కోట్లు

మంత్రి అనగాని సత్యప్రసాద్

పంపిణీ చేశారు. ఎస్‌సి బాలికల హాస్టల్ ఆధునికీకరణకు రూ.50 లక్షలు, బీసీ బాలుర హాస్టల్ ఆధునీకరణకు రూ.10 లక్షలు నిధులు మంజూరు చేయించారు. రూ.1.45 కోట్ల ఎంపీ నిధులతో సిసి రోడ్లు, కమ్యూనిటి హాల్స్ పనులు ప్రారంభించారు. పల్లె పండుగ కింద రూ.52కోట్లతో సిసి రోడ్ల పనులు జరుగుతుండగా రూ.9కోట్లతో 450 గోకులం షెడ్లు నిర్మించారు. గ్రామాల్లో ఇంటింటికి రక్షిత తాగునీరు అందించేందుకు రూ.31కోట్లతో జలజీవన్ మిషన్ పనులు చేపట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో రూ.85కోట్లతో దిండి అక్వా పార్క్ నిర్మాణానికి నిధులు కేటాయించారు. రేపల్లె, వేమూరు నియోజకవర్గాల రైతులకు భట్టిప్రోలు మెయిన్ డ్రైన్ ఆక్విడేట్ రూ.10.75కోట్లతో పనులు జరుగుతున్నాయి. పట్టణంలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి రూ.4 కోట్లు నిధులు, రూ.3.50కోట్లతో ఇరిగేషన్ శాఖకు సంబంధించిన పనులు చేపట్టారు. సంక్షేమానికి సంబంధించి రూ.14.60కోట్లతో 7,304 మంది మత్స్యకారులకు జీవన బృతి అందజేశారు. రూ.130.60 కోట్ల నిధులు 592 మంది డ్వాక్రా గ్రూపు సభ్యులకు రుణాలు మంజూరు చేశారు. 42,696 మందికి ప్రతి నెల రూ.18.65కోట్లు సామాజిక పింఛన్లు అందిస్తున్నారు. ఇంటి నిర్మాణానికి 1049 మందికి ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం కింద రూ.2,43,46,837 లబ్దిదారుల బ్యాంకు కాతాల్లో జమ చేశారు. పేదల సంక్షేమంతో పాటు రహదారులు, డ్రైనేజీ, తాగునీటి ప్రాజెక్టులు, మెరుగైన విద్య, వైద్య సేవలు కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. రైతులకు విత్తన కేంద్రాలు, యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ హబ్ వంటి కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా ప్రణాళికలతో సేవలు అందిస్తున్నారు. అభివృద్ధి పథంలో ఆయన వేసిన అడుగులు రాబోయే కాలంలో నియోజకవర్గ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమంపై మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ ఇది తన ఒక్కని విజయం కాదని, ప్రజల సహకారంతో సాధించిన విజయమని అన్నారు. తన కుటుంబ సభ్యులైన నియోజకవర్గ ప్రజల విశ్వాసం, సహాయం దీని వెనక ఉందని అన్నారు. అభివృద్ధి తాలూకు ప్రయాణం కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు బాగుండాలన్నదే తన ఆశయం, కూటమి ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.

ఎఒ మేరమ్మను సత్కరిస్తున్న సిబ్బంది

మేరమ్మ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - యద్దనపూడి

మండల వ్యవసాయ అధికారి ఎన్ మెరమ్మ ఇటీవల ఇంకొల్లుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా విఎఎలు ఆమె సేవలను ప్రశంసిస్తూ శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఆమెతో కలిసి పనిచేసిన అనుభవాలు గుర్తు చేసుకున్నారు. విధినిర్వహణలో ఆమె నిబద్ధతను ప్రశంసించారు. తెలుగు దేశం నాయకులు ఆమె సేవలను ప్రశంసిచారు. మంచి అధికారిణిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. బదిలీ అయినప్పటికీ అందరికీ అందుబాటులో ఉండాలని కోరారు. కార్యక్రమంలో విఎఎలు వినయ్, మధుప్రియ, నరేంద్ర, ఏసుబాబు, హరి, లీల, సత్య, సుదర్శన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ వి ప్రద్యుమ్నకుమార్

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - పర్చూరు

విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే సచివాలయ సిబ్బందిపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపిడిఒ వి ప్రద్యుమ్న కుమార్ పేర్కొన్నారు. మండలంలోని నూతలపాడు, నాగులపాలెం సచివాలయాలను ఆయన శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్ సర్వేపై సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన వివిధ రకాల పథకాలకు సంబంధించిన సర్వేలు, అనుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు. ప్రజలకు, తమ పైఅధికారులకు అందుబాటులో ఉండి ఎవరికి అప్పగించిన పనిని వారు అలసత్వం వహించకుండా వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. సచివాలయ సిబ్బంది హాజరు విషయంలో అలసత్వం వహించరాదని హెచ్చరించారు. సిబ్బంది ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు పూటలా బయోమెట్రిక్ హాజరు పూర్తి చేయాలని చెప్పారు. సచివాలయం సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన వెంట ఇఒపిఆర్డి కె సత్యనారాయణ, సీనియర్ సహాయకులు పి నారాయణరావు, కార్యదర్శులు కృష్ణమోహన్, సురేష్ పాల్గొన్నారు.

సిమెంట్ బస్తాలకు చెక్కు అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

సిమెంటు బస్తాల అందజేత

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండలో నిర్మిస్తున్న శ్రీరామనామస్తూప నిర్మాణానికి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రొటేరియన్ పువ్వాడ రామ కోటేశ్వరరావు సౌజన్యంతో 50 బస్తాల సిమెంట్ శుక్రవారం బహుకరించారు. దీనికి సంబంధించిన రూ.15వేల విలువైన బ్యాంకు చెక్కు స్థానిక రోటరీ కార్యాలయంలో ఫౌండేషన్ ఛైర్మెన్ స్వర్ణ సుబ్బారావుకు అందజేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, మలాది శ్రీనివాసరావు, పువ్వాడ రామకోటేశ్వరరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, అళహరి హరి ప్రసాదు, బోజనపల్లి సత్యనారాయణ, తమ్మన శ్రీనివాసరావు, అంజాద్ బాషా పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యం

ప్రజాశక్తి - అద్దంకి

చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకుని ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అందరికీ 'తల్లికి వందనం' పథకం ద్వారా రూ.15 వేల చొప్పున మహిళల ఖాతాల్లో జమ చేయడంతో మండలంలోని మణికేశ్వరంలో సిఎం చంద్రబాబు, మంత్రి గొట్టిపాటి రవికుమార్ చిత్రపటాలకు విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక నేతలు శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ 'తల్లికి వందనం' అమలు చేస్తామని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని చెప్పారు. గత ప్రభుత్వం కేవలం 42,61,965 మంది విద్యార్థులకు అమ్మఒడి ఇచ్చిందని, కూటమి ప్రభుత్వం 67,27,164 మంది విద్యార్థులకు ఇస్తోందని తెలిపారు. గత ప్రభుత్వంకంటే 24,65,199 మందికి అదనంగా వర్తింపచేసి చంద్రబాబు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళులా సుపరిపాలనలో మొదటి అడుగుకు నాంది పలికారని తెలిపారు. కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, మోషే, మాధ్యూస్, రవి, బడావలి, ఆదినారాయణ, ప్రసాద్, తిమోతి, చినబాబు, అనీల్, మహేష్, శ్రీను, మంగయ్య, ఉస్మాన్, కాలేషా, రామారావు, ఉదయ్ పాల్గొన్నారు.

మహిళలు పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మాట్లాడుతున్న ఎంపిడిఒ వెంకటరమణ

డ్వాక్రా సంఘాల ద్వారా ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఎంపిడిఒ ఎస్ వెంకటరమణ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సమైక్య కార్యనిర్వహక సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి సమైక్య అధ్యక్షురాలు జాలాది ధనలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో 2025 – 26 ఆర్థిక సంవత్సరానికి 150 మంది పిఎం సూర్య ఘర్ లబ్ధిదారులను గుర్తించి వారికి సోలార్ యూనిట్లు అందించాలని తీర్మానించినట్లు తెలిపారు. పాడి పరిశ్రమ మీద ఆసక్తి ఉన్న 500 మంది మహిళా రైతులను గుర్తించాలని, గడ్డి పెంపకం కింద మరో 500 మందిని గుర్తించి వారిచే గేదెలకు గడ్డి పెంచాలని, గొర్రెలు, మేకలు పెంపకంకు 120 మంది లబ్ధిదారులను గుర్తించాలని, కోళ్ల పెంపకంకు 80 యూనిట్లకు లబ్ధిదారులను గుర్తించాలని చెప్పారు. ఆహార అనుబంధం ఉత్పత్తులకు 40 మంది లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. వ్యాపారాలు, చేతి పనులకు 5 యూనిట్లకు లబ్ధిదారులను గుర్తించాలని అన్నారు. మహిళా వ్యాపారవేత్తలు 230 మందిని గుర్తించాలని సమావేశంలో తీర్మానించినట్లు ఎపిఎం శ్రీమన్నారాయణ తెలిపారు. అన్ని గ్రామ సమైఖ్య సంఘాల అధ్యక్షులు ప్రతినెల విఒఎల సమావేశం నిర్వహించి చిన్న సంఘాలు గ్రామ సంఘాల సమావేశంలో పాల్గొనే విధంగా చూడాలని వివరించారు. పి4 కుటుంబాల వారికి అర్హతమేరకు రుణాలు ఇప్పించాలని చెప్పారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేయించి తల్లికి వందనం పథకానికి సంబంధించి ఎవరికైనా అర్హత ఉండి డబ్బులు పడక పోతే తమ దృష్టికి తీసుకురావాలని ఎంపిడిఒ వెంకట రమణ కోరారు. సిఎం సూర్యఘర్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. దాని వల్ల కలిగే ప్రయోజనాలు వివరించాలని సూచించారు. సోలార్ పథకం పొందే విధానాన్ని, దానిని వినియోగించుకునే విధానంపై విద్యుత్ శాఖ ఎఇ శాంతకుమారి వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవా లని చెప్పారు. కార్యక్రమంలో మండల సమైక్య కోశాధికారి కట్ట జ్యోతి, ఎఫ్‌పిఒ అధ్యక్షులు దోవ ఝాన్సీ, సిఎంఎం నరేంద్ర హానోకు, రజిని పాల్గొన్నారు.

అమృతలూరు సిడిపిఒగా లక్ష్మీదేవి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఎమ్మెల్యే ఆనందబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిడిపిఓ లక్ష్మీదేవి

ఐసిడిఎస్ ప్రాజెక్టు అమృతలూరు నూతన సిడిపిఓగా ఎ లక్ష్మీదేవి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె అల్లూరి సీతారామరాజు జిల్లా జికె వీధి ప్రాజెక్టు నుండి సాధారణ బదలీలో భాగంగా అమృతలూరుకు వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన సిడిపిఓ జి విజయలక్ష్మి గుంటూరు జిల్లా ప్రత్తిపాడు సిడిపిఓగా బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీదేవికి ప్రాజెక్టు పరిధిలోని ఆయా సెక్టార్ల సూపర్వైజర్లు పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు. ముందుగా శాసన సభ్యులు నక్క ఆనందబాబును లక్ష్మీదేవి పరిచయం చేసుకున్నారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన దృష్ట్యా అంగన్వాడి కేంద్రాల్లో మూడేళ్లు నిండిన చిన్నారులను చేర్పించాలని, ఐదేళ్లు నిండిన చిన్నారులకు గ్రాడ్యేషన్ డే నిర్వహించి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని చెప్పారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కార్యకర్తలు రికార్డులు సక్రమంగా నమోదు చేసుకోవాలని చెప్పారు. చిన్నారుల హాజరు శాతాన్ని క్రమం తప్పకుండా నమోదు చేసుకుని సమయపాలన పాటించాలన్నారు.

రెడ్ క్రాస్ కమిటీ ఎన్నికకు నామినేషన్ల స్వీకరణ

ప్రజాశక్తి - చీరాల

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చీరాల సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఎన్నికల్లో 11మంది కమిటీ సభ్యుల పోస్టులకు 12 మంది నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లను శుక్రవారం పరిశీలించగా 10మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా ఇద్దరి నామినేషన్లు తిరస్కరణ గురైనట్లు ఎన్నికల అధికారులు జివివి ప్రసాద్, బి శ్రీనివాసులు, టిజె సాయిబాబు తెలిపారు. 11 స్థానాలకు గాను 10మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. ఈనెల 15న ఉదయం 9 గంటలకు ఎండిఓ కార్యాలయం వద్ద జరుగనున్న సర్వసభ్య సమావేశంలో ఎంపికైన అభ్యర్థులను ప్రకటిస్తామని తెలిపారు.

చెంచుల స్థితిగతుల

అధ్యయనానికి చర్యలు

- 15 నుంచి 30 వరకు 'ధర్తి అబా అభియాన్'
- అధికారులకు కలెక్టర్ తమీమ్అన్సారియా ఆదేశం



మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లాలో చెంచు హాబిటేషన్స్‌లో ఈ నెల 15 నుండి 30 వరకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ధర్తి అబా అభియాన్ అవగాహన, ప్రయోజన సంతృప్తి శిబిరాలను నిర్వహించి చెంచుల జీవన స్థితిగతులను పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఒంగోలు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వర్చువల్‌గా ఐటిడిఎ పిఒ, విద్య, వైద్య, పంచాయతీరాజ్, గహ నిర్మాణ, ఆర్‌డబ్ల్యూఎస్, జిల్లా ఐటిడబ్ల్యుఒ వంటి శాఖల అధికారులతో ధర్తి అబా అభియాన్‌పై తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 15 నుండి 30 వరకు రోజుకొక హాబిటేషన్‌లో సంబంధిత శాఖల అధికారులు గ్రామ సభలు నిర్వహించాలన్నారు. వారికి ప్రభుత్వ పరంగా అందుతున్న పథకాల అమలు తీరును, వారి అవసరాలను అధ్యయనం చేసి పూర్తి స్థాయిలో శాఖా పరంగా హాబిటేషన్ వారీగా నివేదికలు తయారుచేసేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్, శ్రీశైలం చెంచు ప్రాజెక్ట్ పిఓను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఐటిడిఎ అధికారి వరలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, జిల్లా విద్యా శాఖాధికారి ఏ.కిరణ్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ బాలశంకరరావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, పంచాయతీ రాజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంఘం ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య

అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ కం ఇస్త్రీదారులకు

వేతన చట్టం అమలుచేయాలి

ఏపీ రజక వృత్తిదారుల సంఘం ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఒంగోలు నగరం అపార్ట్మెంట్ వాచ్మెన్ కం ఇస్త్రీదారులకు రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ ద్వారా కనీస వేతన చట్టం అమలు చేయాలని ఏపీ రజక వృత్తిదారుల సంఘం ప్రధాన కార్యదర్శి మున్నూరు భాస్కరయ్య డిమాండ్ చేశారు. గురువారం రాత్రి ఒంగోలు నగర అపార్ట్మెంట్ కం ఇస్త్రీదారుల సదస్సు టంగుటూరి రాము, చందలూరు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భాస్కరయ్య మాట్లాడుతూ నగరంలో దాదాపు 500 దాకా అపార్ట్మెంట్లు ఉన్నాయని, అందులో పని చేస్తున్న వాచ్మెన్ కం ఇస్త్రీదారులు మరియు ఇంటి పని వారు చాలీచాలని వేతనముతో జీవిస్తున్నారని, వారికి తక్షణమే కార్మిక శాఖ ద్వారా కనీస వేతన చట్టం అమలు చేయాలని కోరారు. అపార్ట్మెంట్ వాచ్మెన్ మీద ఇస్త్రీ పని వారి మీద ఇంటి పని వారి మీద అక్రమ వేధింపులు కేసులు దాడులు జరుగుతున్నాయని, అపార్ట్మెంట్ వాచ్మెన్ మరియు ఇస్త్రీదారుల పని భద్రత కోసం ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని సామాజిక రక్షణ చట్టం కల్పించాలని ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్ని నేటికీ అమలు కాలేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అపార్ట్మెంట్ కం ఇస్త్రీదారుల నాయకులు పోగోలు శ్రీనివాసులు, ఏపీ రజక వత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాయల మాలకొండయ్య మాట్లాడారు. అనంతరం ఒంగోలు నగర అపార్ట్మెంట్ కం ఇస్త్రీదారుల సంఘం నూతన కమిటీ లో గౌరవాధ్యక్షులుగా టంగుటూరు రాము, రాయల మాలకొండయ్య, అధ్యక్షులుగా చందలూరు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా మంచికలపాటి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు గా కల్లగుంట శ్రీనివాసులు, సహాయ కార్యదర్శిగా పి నాగేశ్వర రావు నాయక్, తలమంచి సుబ్బారావు, కోసేధికారి కన్నవరపు నాగేశ్వరరావు, మరో 13మంది, ఆహ్వాన కమిటీ సభ్యులుగా 6 మందితో కమిటీ ఏర్పడింది. కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ రాచకొండ వెంకట కష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చీమకుర్తి కోటేశ్వరరావు, ఒంగోలు నగర ఇస్త్రీదారుల సంఘం నాయకులు ఆదర్తి ఆంజనేయులు, అపార్ట్మెంట్ కమిటీ సభ్యులు, రజక వత్తిదారుల సంఘం సభ్యులు, అపార్ట్మెంట్ వాచ్మెన్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

11 కెవి బృందావన నగర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 7 నుండి 11 గంటల వరకు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఒంగోలు టౌన్ ఆపరేషన్ డిఈఈ కె.పాండు రంగారావు ఓ ప్రకటనలో తెలిపారు. అంజయ్య రోడ్డు , పాత బిఎస్ఎన్ఎల్ ఆఫీస్, నిర్మల్ నగర్ పార్క్, జిఎస్ఆర్ హాస్పిటల్, బందావన్ నగర్ , రిలయన్స్ స్మార్ట్ ,పండరీపురం, పంచముఖ ఆంజనేయ స్వామి టెంపుల్ , సుందర్ నగర్, భవాని వీధి ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించాలని ఆయన కోరారు.

రుణాల పంపిణీలో లక్ష్యాలను చేరుకోవాలి

కలెక్టర్ వెంకటమురళి

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రాధాన్యత రంగాలు, ప్రాధాన్యత లేని రంగాలకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో విస్తతంగా రుణాలు ఇవ్వాలనే లక్ష్యంతో వార్షిక ప్రణాళిక రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో బ్యాంకర్ల జిల్లా స్థాయి సమీక్షా సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. రుణాల పంపిణీలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు నూరు శాతం చేరుకోవాలని కలెక్టర్ అన్నారు. గత సంవత్సరంలో రైతులకు ఒక లక్ష సీసీఆర్సి కార్డులు జారీ చేయగా, అందులో కేవలం 23 వేల మందికి మాత్రమే రుణాలు మంజూరు చేశారని కలెక్టర్ బ్యాంకర్లకు తెలిపారు. ఈ సంవత్సరం లక్ష సీసీఆర్‌సి కార్డుల మంజూరుకు లక్ష్యాలను నిర్దేశించారని, అందులో ఇప్పటివరకు 3,800 కార్డులు జారీ చేయడమైనదని ఆయన తెలిపారు. పాత సిసిఆర్సి కార్డులను రెన్యువల్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారికి జిల్లా కలెక్టర్ సూచించారు. సిసిఆర్సి కార్డు దారులకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.200 కోట్ల రుణాలు ఇవ్వాలని, బ్యాంకు బ్రాంచీల ప్రకారం లక్ష్యాలను నిర్దేశించాలని కలెక్టర్ ఎల్డీఎంకు సూచించారు. పియం సూర్యఘర్ పథకం అమలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో చొరవ చూపిస్తున్నారని, ఆ ప్రకారంగా జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి బ్యాంకులు లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి ఈ పథకంలో స్వయం సహాయక గ్రూపు సభ్యులను చేర్చడమైనదని తెలిపారు. ఈ పథకం అమలుకు భారత ప్రభుత్వం 78 వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తుందని తెలిపారు. ప్రతి ఎస్ఎస్‌జి సభ్యుల గహానికి 3 యూనిట్లు స్థాపనకు నిర్దేశించడమైనదని, అందుకుగాను ప్రతి సభ్యునికి రూ.78 వేలు సబ్సిడీ కింద వస్తుందన్నారు. దరఖాస్తుదారుడు వెండర్ను నిర్దేశించిన తర్వాత బ్యాంకులకు దరఖాస్తులు వస్తాయని, వాటికి వెంటనే లోన్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు తెలిపారు. బ్యాంకులలో డిపాజిట్ మొత్తాలను జమ చేయుటకు డిఆర్డిఏ శాఖ అధికారులు చర్యలు తీసుకోవడమైనదని, రుణాలను తిరిగి చెల్లించుటలో డిఆర్డిఏ శాఖ బ్యాంకులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్రాంచ్ ఒకటే ఉన్నదని, అది ప్రైవేట్ బ్యాంకు కాదని ప్రభుత్వరంగ బ్యాంక్ అని ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ మహారాష్ట్ర బ్యాంక్ మేనేజర్‌కు సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకష్ణ, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, నాబార్డ్ డిడిఎం రవికుమార్, ఆర్బిఐ ఎల్డిఓ నవీన్ బాబు, యూనియన్ బ్యాంక్ రీజనల్ అధికారి మాధురి, ఎల్ డి ఎం శివకష్ణ,వివిధ బ్రాంచీల బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

'తల్లికి వందనం' నిధులు విడుదల

- తల్లుల ఖాతాల్లో జమ ప్రారంభం..
- లబ్ధిదారుల జాబితాలు సచివాలయాల్లో ప్రదర్శన
- అనర్హుల జాబితాలో సవరణకు అవకాశం..

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రభుత్వం తల్లికి వందనం నిధులను గురువారం రాత్రి విడుదల చేసింది. గురువారం రోజే తల్లికి వందనం నిధులు బ్యాంకులకు చేరినట్లు అధికారులు తెలిపారు. ఈ సారి ఈ పథకం కింద అర్హులు, అనర్హులు జాబితాలను విద్యాశాఖల ప్రమేయం లేకుండా రూపొందించడం గమనార్హం. 2వ తరగతి నుంచి ఇంటర్ చదువుతున్న విద్యార్థుల జాబితాలు వారు నివసించే సచివాలయాల్లో జూన్ 12న అర్హులు, అనర్హుల జాబితాలను ప్రదర్శించారు. ఇందుకు సంబంధించిన అభ్యంతరాలు, ఫిర్యాదులను జూన్ 20వ తేదీ వరకు స్వీకరిస్తారు. విద్యార్థుల తల్లులు, విద్యార్థులు (ఇంటర్) బ్యాంకు అకౌంట్‌కు ఆధార్ అనుసంధానం చేయని వారు ఈ నెల 16 లోగా సమీపంలోని పోస్టాఫీస్ లో అనుసంధానం చేసుకోవాలి.

తల్లికి వందనం పథకంలో భాగంగా విడుదల చేసే రూ. 15 వేలలో తల్లుల ఖాతాల్లో రూ. 13 వేలు మాత్రమే జమ చేసి... పాఠశాలల మెయింటనెన్స్ గ్రాంట్ కోసం రూ. 2 వేలను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉండే ఖాతాకు మళ్లించనున్నారు. తల్లికి వందనం పథకాన్ని జిల్లా లో 1.80 లక్షల మందికి వర్తింపజేస్తున్నామని పాఠశాలల విద్యా శాఖ ప్రకటించింది....

గతంలో అమ్మఒడికి ఉన్న మార్గదర్శకాలే కొనసాగిస్తున్నామని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు దానికంటే మెరుగ్గా ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి... వారి తల్లుల అకౌంట్‌లోకి డబ్బులు వేస్తున్నామని తెలిపారు.

సచివాలయాల్లో లబ్ధిదారుల జాబితా...

తల్లికి వందనం లబ్ధిదారుల జాబితాను ఆయా గ్రామ, వార్డు సచివాయాల్లో ప్రదర్శిస్తారు. తల్లికి వందనం పథకం అమలులో పారదర్శకత ఉండేందుకు... లబ్ధిదారుల జాబితాను గ్రామ, వార్డ్ కార్యాలయాల్లో పెట్టినట్లు అధికారులు తెలిపారు. ఎక్కడైనా ఇబ్బందులు, సాంకేతిక సమస్యలు ఉండి... తల్లికి వందనం అందకపోతే అధికారుల దష్టికి తీసుకొస్తే వాటిని కరెక్ట్ చేసి, అలాంటి వారికి కూడా సాయం అందిస్తామని చెప్పారు. ప్రస్తుతం రెండు నుంచి పదో తరగతి వరకు, ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తున్నామని చెప్పారు. ఒకటో తరగతి, ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్‌లు పూర్తయ్యాక వారి తల్లుల అకౌంట్లలోకి డబ్బులు జమ చేస్తామని చెప్పారు.

అనర్హుల జాబితాలో ప్రధానంగా కుటుంబం లో తల్లి లేదా తండ్రి నెలకు రూ.10 వేలపై బడి ఆదాయం పొందుతున్నా, 4 చక్రాలు వాహనం ఉన్నా, ఆదాయపు పన్నులు చెల్లిస్తున్నా.. ఆ కుటుంబంలో చదువుతున్న విద్యార్థులకు తల్లికి వందనం వర్తించదని అధికారులు స్పష్టం చేశారు. అంటే వివిధ రంగాల్లో పనిచేసే స్కీమ్ వర్కర్ల పిల్లలు, అంగన్వాడీలు, కాంట్రాక్ట్ ఔట్ సోర్స్ ఉద్యోగుల పిల్లలకు ఈ పథకం దూరం చేసేందుకు ఈ నిబంధనలు రూపొందించినట్లు తెలుస్తోంది.

ఇలా చెక్ చేసుకోండి..

అయితే తల్లికి వందనం నిధులు బ్యాంక్ అకౌంట్లలో జమ అవుతున్న నేపథ్యంలో.మీకు డబ్బులు పడ్డాయా? లేదా? అనేది ఎలా చెక్ చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. ఈ పథకం దరఖాస్తుకు మీకు అందించిన బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమ చేయబడతాయి. మీరు బ్యాంక్ బ్యాలెన్స్ చెక్ చేసుకోవడం ద్వారా డబ్బులు పడ్డాయా? లేదా? అనేది తెలుసుకోవచ్చు.

తల్లికి వందనం స్టేటస్ చెక్ చేసుకోవడానికి. అధికారిక వెబ్‌సైట్ /అప్లికేషన్ స్టేటస్ చెకప్‌కి వెళ్లాలి. అక్కడ స్కీమ్ వద్ద తల్లికి వందనం పథకం ఎంపిక చేసుకుని, సంవత్సరం వద్ద 2025-26 సెలక్ట్ చేసుకోవాలి. అనంతరం ఆధార్ నెంబర్ ఎంటర్ చేసి, క్యాప్చాను పూరించాలి. ఆ తర్వాత గెట్ ఓటీపీ మీద క్లిక్ చేస్తే... లింక్ చేసిన మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేసి సబ్మిట్ మీద క్లిక్ చేయడం ద్వారా తల్లికి వందనం స్టేటస్ చెక్ చేసుకోవచ్చు

శరవేగంగా రైల్వే అండర్ వంతెన నిర్మాణం

భట్టిప్రోలులో రైల్వే అండర్ బ్రిడ్జి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రంమైన భట్టిప్రోలులో ఐదేళ్ల క్రితం నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి నిరుపయోగం కావడంతో దాని స్థానంలో వెల్లటూరు ఛానల్‌పై నూతనంగా బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గతంలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.2కోట్లకుపైగా నిధులు వెచ్చించారు. భట్టిప్రోలు నుండి బాలశౌర్య నగర్ కాలనీ పక్కగా వెల్లటూరు ఛానల్‌పై నుండి రైల్వే గేటు దాటి రైతులు తమ పొలాలకు రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు. పంట ఉత్పత్తులు ఈ మార్గం ద్వారానే తరలిస్తూ ఉంటారు. రైల్వే శాఖ ఆయా ప్రాంతాల్లోని పలు రైల్వే గేట్లు స్థానంలో లింకు రహదారులు ఏర్పాటు చేసి కొన్ని గేట్లను ఆ సమయంలో మూసివేసింది. అదే రీతిలో ఈ గేటు కూడా మూసివేసేందుకు అప్పట్లో రూ.కోట్లలో వెచ్చించి రైల్వే లైన్ కింద అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టింది. డెల్టా ప్రాంతం మాగాణి భూములు కావటంతో ఏడాదిలో నాలుగు నెలలు మినహా మిగిలిన 7నెలలు నిత్యం ఈ అండర్ బ్రిడ్జి కింద నీరు నిలబడి ఉంటుంది. వర్షాకాలంలో 7అడుగుల మేర నీరు నిలబడి ఉండటంతో రాకపోకలకు వీలు లేక రైతులు దీనిని ఏ మాత్రం ఉపయోగించుకునే పరిస్థితి లేదు. ఈ అండర్ బ్రిడ్జి నిర్మాణం నిరుపయోగమైన దృష్ట్యా రైల్వే శాఖ రైతులు, ప్రజల రాకపోకలకు మరో రూ.1.60 కోట్లు వెచ్చించి వెల్లటూరు రహదారిలోని రైల్వే గేటు వద్ద నుండి రైల్వే పోరంబోకు స్థలంలో వెల్లటూరు ఛానల్ వరకు నూతనంగా రహదారి ఏర్పాటు చేసి దానికి అనుసంధానంగా వెల్లటూరు ఛానల్‌పై నుంచి నిర్మాణం చేపట్టారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే రైల్వే గేటు మూసివేయాలనే దృక్పథంతో రైల్వే శాఖ ఉంది. దీనికి ఇప్పటికే మూడుసార్లు టెండర్లు పిలవగా టెండర్ దారులు పనిచేయటానికి ముందుకు రాకపోవడంతో జాప్యం జరిగింది. ఎట్టకేలకు 3వ విడత టెండర్ దారు పనులు ప్రారంభించారు. దీంతో వెల్లటూరు ఛానల్‌పైనున్న రైల్వే బ్రిడ్జి సమీపంలో నూతనంగా వంతెన నిర్మాణానికి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ వంతెనపై నుండి రైతులు వెల్లటూరు ఛానల్ కట్ట పైగా పంట పొలాలకు వెళ్లేందుకు వీలు కలుగుతుంది.

వంతెన నిర్మాణ పనులు సరే! రహదారి మాటేమిటి?

రైల్వే శాఖ నిర్మిస్తున్న ఈ వంతెన ఈ ఏడాది సాగునీటి విడుదల సమయానికి స్లాబు పూర్తి చేసుకుంటుంది. కానీ సుమారు కిలోమీటర్ మేర వెల్లటూరు రహదారి నుండి ఈ వంతెన వరకు నిర్మించవలసిన రహదారి పనులు మాత్రం ఈ ఏడాదికి జరిగే పరిస్థితి లేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న దృష్ట్యా వర్షాలు కురిస్తే నిర్మించే వంతెన వద్దకు వాహనాలు వచ్చే పరిస్థితి లేదు. ఈ ఏడాదికి వంతెన నిర్మాణం జరిగితే వచ్చే ఏడాది ముందుగానే రహదారి నిర్మాణ పనులు ప్రారంభించాలని భావిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. దీని కారణంగా ఈ ఏడాది రైతులు ఈ రైల్వే గేట్ ద్వారానే పంట పొలాలకు రాకపోకలు కొనసాగించాల్సి ఉంది. ఇదిలా ఉండగా ఇదే ఛానల్‌పై నిర్మిస్తున్న అక్విడెక్టు నిర్మాణ పనులు కూడా శరవేగంగా సాగుతుండటంతో ఇదే ప్రాంతంలో బిఎం డ్రైన్ పైన, వెల్లటూరు ఛానల్‌పైన రెండు వంతెనలు నిర్మించాల్సి ఉంది. ఆ వంతెనలు వచ్చే ఏడది నిర్మించే అవకాశం ఉంది. ఈ వంతెనలు పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు జరిగితే భట్టిప్రోలు నుండి రైతులు చిన్నపులివరు వరకు వెళ్లే ప్రజలతోపాటు పంట పొలాలకు వెళ్లే రైతులకు, గ్రామాలకు తరలి వెళ్లే వీలు కలుగుతుందని రైతులు, ప్రజలు ఎదురు చూస్తున్నారు.

వెల్లటూరు చానల్లో నూతనంగా నిర్మిస్తున్న వంతెన

హోం మంత్రి అనిత వ్యాఖ్యలు చట్టవిరుద్ధం

- తెనాలి ఘటనలో ఇద్దరు సిఐలను అరెస్టు చేయాలి
- దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు

ప్రజాశక్తి - చీరాల

దళిత, ముస్లిం యువకులపై తెనాలిలో ఇటీవల 2వ పట్టణ సిఐ రాములు నాయక్, 3వ పట్టణ సిఐ రమేష్ బాబు లాఠీలతో చేసిన దాడి ఘటనపై పోలీసులు కొడితే తప్పేముందన్న హెూం మంత్రి అనితను పదవి నుండి తొలగించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు కోరారు. స్థానిక దళిత మహాసభ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెనాలి ఘటనపై శనివారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో దళిత సంఘాల రాష్ట్ర జెఎసి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రౌడీ షీటర్ల పేరుతో అక్రమంగా దళిత, ముస్లిం యువకులను నడిరోడ్డుపై కొట్టే హక్కు పోలీసులకు లేదని అన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి కోర్టుకు పంపించే అధికారం మాత్రమే ఉందన్నారు. కోర్టులు శిక్షలు వేయాలి కానీ పోలీసులు శిక్షలు వేయకూడదని అన్నారు. ఒంగోలులో తెలుగుదేశంకు చెందిన వీరయ్య చౌదరి హత్యకు గురైతే హుటాహుటిన హెూం మంత్రి అనిత, ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చి పరామర్శించి అంత్యక్రియలకు హాజరయ్యారని గుర్తు చేశారు. తెనాలిలో దళిత యువకులను రౌడీషీటర్లు అంటున్న హెూం మంత్రి అనిత, సిఎం చంద్రబాబు మాజీ రౌడీ షీటర్ వీరయ్య చౌదరి అంత్యక్రియలకు ఎలా వచ్చారని ప్రశ్నించారు. మాచవరపు జూలీయన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చీరాలలో ఎరిచర్ల కిరణ్ అనే దళిత యువకుడిని కూడా పోలీసులు నడిరోడ్డుపై కొడితే బాధ్యుడైన అప్పటి చీరాల టూ టౌన్ ఎస్ఐ విజయ్ కుమార్‌ను హత్యా నేరంపై అరెస్టు చేశారని అన్నారు. పోలీసులకు కొట్టే హక్కు ఉంటే చీరాల టూ టౌన్ ఎస్ఐ విజయ్ కుమార్‌ను అప్పట్లో అరెస్టు చేసి ఎందుకు జైలుకు పంపించారని ప్రశ్నించారు. పోలీసులు కొట్టడం కరెక్టయితే పై రెండు కేసుల్లో చీరాల టూ టౌన్ ఎస్ఐ విజయ్ కుమార్, రేణంగివరం ఎస్ఐ జగన్మోహనరావుకు కోర్టు విధించిన శిక్షలు హెూంమంత్రి తన అధికారంతో రద్దు చేయించగలరా అని ప్రశ్నించారు. సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, కార్యదర్శి కాకుమాను రవి, డిబిపి అధ్యక్షులు షేక్ జిలాని పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నీలం నాగేంద్రరావు

దుర్భర దారిద్ర్యంతోనే అన్నదమ్ముల ఆత్మహత్య

ప్రజాశక్తి - బాపట్ల

వయోభారం, దుర్భర దారిద్ర్యం, అనారోగ్య సమస్యలతోనే ఇద్దరు అన్నదమ్ములు ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని ఎస్ఐ రాజకుమార్ తెలిపారు. పట్టణంలో శిఖరంవారి వీధిలోని ఇద్దరు అన్నదమ్ముల ఆత్మహత్యకు సంబంధించి వివరాలు ఆయన శుక్రవారం వెల్లడించారు. మృతి చెందిన వారిలో బొడ్డుపల్లి బాలసుబ్రమణ్యం (65) గతంలో దంత వైద్యం చేసేవారని తెలిపారు. ప్రస్తుతం ఆయన మధుమేహ వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిసిందని అన్నారు. అదేవిధంగా ఆయన సోదరుడు బొడ్డుపల్లి వెంకటసుబ్బయ్య శాస్త్రి పురోహిత్యం చేస్తుండేవారని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ఇరువురు ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని తెలిపారు. అదే ప్రాంతంలో వీరితోపాటు ఒక కుక్క కూడా చచ్చి పడి ఉన్నట్లు గుర్తించామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఒక్కొక్కసారి అన్నా క్యాంటీన్లో భోజనం తెచ్చుకుని తిని కాలం గడిపే వారిని చుట్టుపక్కల వారు తెలిపారని అన్నారు. అయితే వీరికి వివాహం కాలేదని అన్నారు. వీరు మొత్తం ఆరుగురు సంతానం కాగా వారిలో వీరికి ఒక సోదరి ఉన్నారని తెలిపారు. ఆరుగురిలో నలుగురు గతంలోనే చనిపోయారని తెలిపారు. మృతదేహాల నుండి వెదజల్లుతున్న దుర్గంధాన్ని భరించలేక చుట్టుపక్కల నివాసాల ప్రజలు తెలిపిన సమాచారం మేరకు గురువారం ఆ ప్రాంతాన్ని పరిశీలించామని అన్నారు. శవాలు విపరీతమైన దుర్గంధం వెదజల్లుతూ ఉండడంతో మృతదేహాలున్న చోటే విఆర్ఓ నాగేశ్వరరావు ద్వారా శవపంచనామా నిర్వహించామని అన్నారు. మృతదేహాలున్న స్థానంలోనే పోస్టుమార్టం నిర్వహించి కొన్ని శరీర భాగాలు ఫోరెన్సిక్ పరీక్షలకు పంపినట్లు తెలిపారు. వాటి ద్వారా వచ్చే రిపోర్టు ఆధారంగా ఎలా మృతి చెందారు, ఎవరైనా హత్య చేశారా అనే అంశం తెలుస్తుందని అన్నారు. అనంతరం మృతి చెందిన వారి పెద్దన్న కుమారుడు బొడ్డుపల్లి భార్గవ భాస్కర శాస్త్రికి మృతదేహాలు అప్పగించినట్లు తెలిపారు. అన్నదమ్ముల ఆత్మహత్య అనే శీర్షికన ప్రజాశక్తి ప్రధాన సంచికలో శుక్రవారం ప్రచురితమైన వార్త పాఠకులకు విధితమే.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ

అగ్నిమాపక అధికారిగా రామసిద్ధార్థ

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల స్టేషన్ అగ్నిమాపక అధికారిగా జి రామ సిద్ధార్థ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. కావలి అగ్నిమాపక అధికారిగా పనిచేస్తున్న ఆయన బదిలీపై వచ్చారు. ఇక్కడ అగ్నిమాపక అధికారిగా పనిచేస్తున్న వై వెంకటేశ్వర్లు రేపల్లె అగ్నిమాపక అధికారిగా బదిలీ అయ్యారు.

ఎఫ్ఓ రామ సిద్ధార్థ

'తల్లికి వందనం' లబ్ధిదారుల గుర్తింపు

ప్రజాశక్తి - అద్దంకి

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిడిఓ బి సింగయ్య పేర్కొన్నారు. తల్లికి వందనం కార్యక్రమంపై అర్హులను గుర్తించే కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. మండలంలో 5539 మంది పిల్లలకు తల్లికి వందనం పథకంపై అర్హత సాధించారని తెలిపారు. 492 మంది విద్యార్థులు అనర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. మరోసారి పరిశీలించి నెలాఖరులోపు తుది జాబితా రూపొందిస్తామని తెలిపారు. అర్హులు ఎవరైనా ఉంటే తమదృష్టికి తీసుకురావాలని కోరారు.

ఎస్ఐ జనార్ధన్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - వేటపాలెం

నూతన ఎస్ఐగా జనార్ధన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గుంటూరు జిల్లా నల్లపాడు నుంచి వేటపాలెంకు బదిలీ అయ్యారు. గతంలో చీరాల రూరల్ పోలీసు స్టేషన్ ఈపురుపాలెం ఎస్ఐగా పనిచేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని అసాంఘిక కార్యకలాపాలపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎస్ఐ జనార్ధన్

రైలు నుండి జారిపడి ఇద్దరు మృతి

ప్రజాశక్తి - చీరాల

రైలు నుండి జారిపడి గుర్తు తెలియని ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకున్నది. చిన్నగంజాం మండలం సోపిరాల రైల్వే గేటు సమీపంలో ఒకరు, చీరాల రైల్వే స్టేషన్ వద్ద ఒకరు మృతి చెందినట్లు జిఆర్‌పి ఎస్ఐ కొండయ్య తెలిపారు. చీరాల, ఒంగోలు రైల్వే మెయిన్ ట్రాక్‌పై గుర్తుతెలియని 30ఏళ్ల యువకుడు మృతి చెందినట్లు సమాచారం అందడంతో సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించినట్లు తెలిపారు. మృతుడు కుడి చేతిపై విజయలక్ష్మి అని పచ్చబొట్టుతో పేరు ఉందని అన్నారు. రైలులో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు జారిపడి ఉండవచ్చని తెలిపారు. అయితే అతని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేకపోవడంతో వివరాలు తెలియరాలేదని అన్నారు. కావున పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించామని తెలిపారు. మృతుడివివరాలు ఎవరికైనా తెలిస్తే రైల్వే పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు. చీరాల రైల్వే స్టేషన్ 4వ ప్లాట్‌ఫారం వద్ద 50ఏళ్ల వయస్సు గల ఐదు అడుగులు ఎత్తున్న చామన ఛాయా రంగు వ్యక్తి రైలు బండి నుండి పడి మృతి చెందాడని తెలిపారు. అతని వద్ద కూడా ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. మృతుల ఆచూకీ తెలిస్తే జిఆర్‌పి ఎస్ఐ 9440627646 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

రైలు నుంచి జారిపడి బీహార్ వాసికి గాయాలు

ప్రజాశక్తి - బాపట్ల

రైలు నుంచి జారిపడి బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తికి గాయాలపలైన సంఘటన విజయవాడ, చెన్నై రైల్వే మార్గంలో బాపట్ల పట్టణం చాకలిపాలెం గేటు, జమ్ములపాలెం గేటు మధ్య శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ, చెన్నై పినాకిని ఎక్స్ ప్రెస్‌లో ప్రయాణిస్తున్న బీహార్‌కు చెందిన వ్యక్తి రైలు నుంచి జారిపడి గాయపడ్డాడు. అదే సమయంలో ఆ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న రైల్వే కీమ్యాన్ సైదులు రైలు నుండి జారిపడిన వ్యక్తిని గమనించి రైల్వే పోలీసులకు సమాచారం అందించాడు. తక్షణమే స్పందించిన ఆర్‌పిఎఫ్ ఎఎస్ఐ శ్రీనివాసరావు, ఆర్పిఎఫ్ కానిస్టేబుల్ తులసి గాయపడిన క్షతగాత్రుడిని బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం క్షత్రగాత్రుడిని గుంటూరు ఏరియా వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవు..

ప్రజాశక్తి - అద్దంకి

మద్యం తాగి వాహనాలు నడపవద్దని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు సూచిస్తున్నారు. వాహన పత్రాలు వెటపెట్టు కోవడంతోపాటు హెల్మెట్ ధరించాలని చెప్పారు. వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సు లేకపోతే కేసులు నమోదు చేస్తామని అన్నారు. పట్టణంలో మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 9 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్లు సీఐ సుబ్బరాజు తెలిపారు. వీరిని ఎజెఎఫ్‌సిఎం కోర్టులో హాజరు పర్చగా న్యాయమూర్తి బి అఖిల ఒక్కొక్కరికి రూ.2వేలు లోపు అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు.

ప్రజాశక్తి
శనివారం 14 జూన్ 2025

అర్జీదారులతో మాట్లాడుతున్న నరేంద్రవర్మ

సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

ప్రజాశక్తి - బాపట్ల

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యమని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో వినతులు స్వీకరించారు. పెన్షన్ల కోసం వృద్ధులు, వికలాంగులు, మహిళలు, ఉద్యోగాల కోసం యువత, సమస్యల పరిష్కారం కోసం వివిధ విభాగాల ఉద్యోగాలు, విద్య, వైద్య సాయం కోసం సామాన్యులు, తాము ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై అర్జీల రూపంలో అందజేశారు. ఆయా సమస్యలు త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

చీరాల : ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రతి శుక్రవారం తమ పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎఎంసి ఛైర్మన్ కౌతరపు జనార్ధనరావు తెలిపారు. ఈ సందర్భంగా 153 అర్జీలు అందాయని అన్నారు. వీటిలో పెన్షన్ కోరుతూ 35, ఇళ్ల స్థలాలకు 105, ఇతర సమస్యలపై 13 అర్జీలు వచ్చాయని అన్నారు. అర్జీలన్నిటినీ ఆయా శాఖల అధికారులకు సిఫార్సు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, కారంపూడి పద్మిని , ప్రసన్న పాల్గొన్నారు.

యోగా ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

యోగా చేస్తే మంచి ఆరోగ్యం

ప్రజాశక్తి - పర్చూరు

యోగాలో శిక్షణ పొంది ప్రతిరోజు ఆచరించి ఆరోగ్యవంతులు కావాలని ఉప్పుటూరు హెూమియో వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. స్థానిక బొమ్మలు సెంటర్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ చంద్రశేఖర్ స్వయంగా బొమ్మల సెంటర్లో యోగాసనాలు వేసి ప్రజలను చైతన్యం చేశారు. ఈనెల 21న 11వ అంతర్జాతీయ దినోత్సవం జరగనుందని తెలిపారు. ప్రస్తుతం మండలంలో 200 యోగ వేదికలు ఉన్నాయని తెలిపారు. యోగా శిక్షణ వేదికల్లో ప్రజలందరూ ఆసక్తికరంగా పాల్గొని కోరారు. యోగ ఆరోగ్య సూత్రాలు తెలుసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ మాల్యాద్రి, విఆర్ఒ యార్లగడ్డ శ్రీనివాసరావు, కుంభ సాయిప్రకాశ్, ఉప్పుటూరు గ్రామస్థులు రామరాజు, శ్రీను, బాజీ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలో ఉదయం 8 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పట్టణంలోని 33కెవి రేపల్లె, గంగడిపాలెం ఫీడర్ల పరిధిలో విద్యుత్ లైన్లు మరమ్మత్తులు కారణంగా విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

కొల్లూరు : మండలంలోని 33/11 కెవి జువ్వలపాలెం, ఈపూర్ లంక సబ్ స్టేషన్లలో విద్యుత్ మరమ్మతులు చేస్తున్న కారణంగా విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఎఇ కె సుధాకర్ బాబు శుక్రవారం తెలిపారు. సబ్ స్టేషన్ల పరిధిలోని జువ్వలపాలెం, కిస్కిందపాలెం, పోతర్లంక, తిప్పలకట్ట, తోకలవారిపాలెం, తురకపాలెం, కృష్ణ నగర్, తడికలపూడి, ఈపూరులంక, చింతల్‌లంక, పెదలంక, కాపులపాలెం, సుగ్గుణ లంక, చిలుమూరు లంక, కొల్లిపర మండలం క్రింద ఉన్న అన్నవరపు లంక, కొత్తూరులంక గ్రామాలకు ఉదయం 8 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలనికోరారు.

26 తర్వాత సాగునీరు విడుదల

వ్యవసాయ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఢిల్లీరావు వెల్లడి

రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు

ప్రజాశక్తి - కొల్లూరు

కొల్లూరు రైతు సేవా కేంద్రాన్ని వ్యవసాయ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఢిల్లీరావు శుక్రవారం సందర్శించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడారు. వరి పంట ఎప్పుడు నాటుకుంటారు? ఏ రకం విత్తనాలు సాగు చేస్తారు. రైతులకు పచ్చి రొట్టె విత్తనాలు పంపిణీ చేస్తామని, ఈ నెల 26 తరువాత కాలువలకు సాగునీరు విడుదల చేస్తామని తెలిపారు. ముందుగానే రైతులు పచ్చి రొట్టె విత్తనాలు పకృతి వ్యవసాయ సిబ్బందికి అందిస్తామని తెలిపారు. 32 రకాల పిఎండిఎస్ విత్తనాలు కలిపిన విత్తనాల కిట్స్ అందిస్తామని తెలిపారు. ఆ విత్తనాలు తొలకరి వర్షాలు కురివగానే పొలంలో చల్లుకుని 45 రోజుల తరువాత రోటో వేటర్‌తో భూమిలో కలియ దున్నడం ద్వారా రసాయనిక ఎరువుల వాడకం తగ్గుతుందని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులతో కలిసి డిక్రిషి యాప్ ద్వారా విత్తనాల పంపిణీ ఎలా జరుగుతుందో పరిశీలించారు. కార్యక్రమంలో రేపల్లె ఎడిఎ ఆర్ విజయ్ బాబు, ఎఒ ఆర్ వెంకటేశ్వరరావు, ఎ1సీఎండి ఎం సుమలత, పకృతి వ్యవసాయ సిబ్బంది, విఎఎలు పాల్గొన్నారు.

విద్యార్థులకు మిత్ర కిట్లు అందజేత

విద్యా మిత్ర కిట్లు అందజేస్తున్న ఎంఈఓ దేవరాజ్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎస్‌కెవిఎం కిట్లను ఎంఇఒ నీలం దేవరాజ్ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాల సౌకర్యాలు ఏర్పాటు చేసి విద్యా బోధన చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులు కూడా ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేసి తమ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేటు పాఠశాలల మోజులో పడి పేదలు అధిక ఫీజులు వెచ్చించి అప్పుల పాలు కాకూడదని సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు 'తల్లికి వందనం' పథకం అమలు చేస్తున్నప్పటికీ వాటితోనే ప్రైవేటు పాఠశాలలు విద్యా బోధన చేసే పరిస్థితి లేదని చెప్పారు. మరింత చెల్లించాల్సి ఉన్నందున ప్రభుత్వ పాఠశాలలే ఉత్తమమని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మాచర్ల మోహనరావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

అంగన్వాడి కార్యకర్తలకు సూచనలు చేస్తున్న సిడిపిఓ సులోచనరాణి

ప్రజాశక్తి - ఇంకొల్లు

ప్రతి అంగనవాడి కార్యకర్త గర్భిణీలు, బాలింతల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఐసిడిఎస్ సెక్టార్ సిడిపిఓ సులోచన రాణి అన్నారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నందు ప్రాజెక్ట్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్తలకు సూచనలు చేశారు. ప్రీస్కూల్ కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం పిపి1, పిపి2 పిల్లలకు ఆక్టివిటీస్ నేర్పించాలని వివరించారు. పిల్లల ఎదుగుదల, బరువు తక్కువ పిల్లలు, టీనేజ్, ప్రెగ్నెన్సీ, రక్తహీనత గల గర్భిణీల పట్ల ఎలాంటి శ్రద్ధ తీసుకోవాలనే విషయాలు వివరించారు. అంగన్వాడీ పరిశుభ్రత, పోషణ ట్రాకర్ యాప్‌లో హాజరు ప్రక్రియ, ఎఫ్‌ఆర్‌ఎస్, ఈకెవైసీ వివరించారు. అంగన్వాడీ కార్యకర్తలకు యోగా తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు వాణిశ్రీ, బేబీ, సుమలత, హిమబిందు, సునీత, వాణి, ఉష పాల్గొన్నారు.

నాటుసారా నిర్మూలనపై అవగాహన

నాటు సారా నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - బాపట్ల

నాటు సారా సంపూర్ణ నిర్మూలనకు నవోదయ 2.0 పటిష్టంగా అమలు చేయాలని ప్రొహిబిషన్ ఎక్సైజ్ జిల్లా అధికారి బి వెంకటేశ్వర్లు అన్నారు. తహశీల్దారు షేక్ సలీమా, వెలుగు ఎపిఎం దగ్గుబాటి సురేష్ ఆధ్వర్యంలో స్టువర్టుపురం, బేతపూడి గ్రామాల్లో నిర్మూలనకు అవగాహన కల్పించారు. నాటు సారాతో కలిగే అనర్థాలపై గ్రామస్తులకు వివరించారు. గతంలో నాటు సారా కేసుల్లో నిందితులుగా ఉన్న వారితోపాటు పిడి యాక్ట్ కేసుల్లో ఉన్న వారి ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. నాటు సారా తయారీ పాత కేసుల్లోని ఇద్దరు నిందితులను తహశీల్దారు ఎదుట బైండోవర్ చేశారు. నాటు సారా కాస్తున్న అనుమానిత ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. దాడుల్లో ఎస్‌టిఎఫ్ మంగళగిరి ఇన్‌స్పెక్టర్ బాలనరసింహం, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఒంగోలు ఇన్‌స్పెక్టర్లు రామారావు, నరహరి, బాపట్ల ఎక్సైజ్ సిఐ పి గీతిక, ఎక్సైజ్ ఎస్ఐలు ఎస్ మౌనిక, ఈఎస్‌టిఎఫ్ ఎస్ఐ శ్రీనివాసరావు, వెదుళ్ళపల్లి పోలీసు సిబ్బంది, స్టువర్టుపురం, బేతపూడి, వెదుళ్ళపల్లి విఆర్‌ఒలు పాల్గొన్నారు.

చేనేత సొసైటీల ప్రత్యేక అధికారిగా నాగమల్లేశ్వరరావు

ఎడిఎ కె నాగమల్లేశ్వరరావు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు, ఐలవరం చేనేత సొసైటీలకు మరో సారి నూతన ప్రత్యేక అధికారిగా బాపట్ల జిల్లా హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కె నాగమల్లేశ్వరరావును ప్రభుత్వం నియమించింది. కేవలం కొన్ని రోజులుగా సొసైటీలకు ప్రత్యేక అధికారులు గానీ, పాలన అధ్యక్షులు గాని లేకపోవడంతో సొసైటీల లావాదేవీలు జరగక చేనేత కార్మికులు ఇబ్బందులకు గురయ్యారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఈ ఉత్తర్వులు అనుసరించి సొసైటీలకు ప్రత్యేక అధికారిగా బాధ్యతలు పట్టినట్లు తెలిపారు. సొసైటీలకు ఎన్నికలు జరిగించంతవరకు కొనసాగనున్నట్లు చెప్పారు.

బంగారు చైన్‌దొంగను అరెస్టు చేసిన రేణంగివరం పోలీసులు

బంగారు చైన్ దొంగ అరెస్టు

ప్రజాశక్తి - పంగులూరు

అద్దె ఇల్లు కావాలనే పేరుతో వచ్చి భార్యా, భర్తలకు మత్తు మందు ఇచ్చి బంగారు చైన్‌ను దొంగిలించిన దొంగను అరెస్టు చేసినట్లు ఎస్ఐ వినోద్‌బాబు తెలిపారు. దొంగ వద్ద నుండి చోరీ చేసిన బంగారు చైన్‌ను స్వాదీనం చేసుకుని సొంతదారులకు అప్పగించినట్లు తెలిపారు. మండలంలోని బూదవాడకు చెందిన వజ్రాల కృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారించి దొంగను అరెస్టు చేసినట్లు తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం సిమెంట్ ఫ్యాక్టరీ రోడ్డు భోగిల్లు వడ్డేశ్వరంకు చెందిన పబ్బరాజు రంగారావు కుమారుడు వెంకట యుగంధర్ గత నెల 18న మండలంలోని బుధవాడ గ్రామానికి వచ్చి వజ్రాల కృష్ణారెడ్డిని అద్దె ఇల్లు కావాలని అడిగాడు. గ్రామంలోని హనుమారెడ్డికి చెందిన ఇంటిని అద్దెకు ఇప్పించారు. గత నెల 18న రాత్రి ఏడు గంటల సమయంలో అన్నవరం ప్రసాదమని మత్తుమందు కలిపిన ప్రసాదంను కృష్ణారెడ్డి, అతని భార్యకు ఇవ్వగా వారు తిన్న కొద్దిసేపటికే స్పృహ కోల్పోయారని తెలిపారు. వెంటనే యుగంధర్ కృష్ణారెడ్డి భార్య మెడలోని బంగారు చైను దొంగిలించుకుని పారిపోయాడని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ముద్దాయి సమాచారం తెలుసుకొని మంగళగిరి బస్టాండ్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. ముద్దాయి యుగంధర్ వద్ద నుండి దొంగిలించిన బంగారు చైన్ స్వాధీనం చేసుకొని, కృష్ణారెడ్డికి శుక్రవారం రికవరీ చేసినట్లు తెలిపారు. ముద్దాయిని అద్దంకి కోర్టులో హాజరు పర్చినట్లు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని జార్లపాలెం శివారులో వేప చెట్టుకు వేలాడుతూ గుర్తు తెలియని మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సిఐ సుబ్బరాజు తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు సుమారు 50 నుంచి 55ఏళ్ల వయస్సు ఉండవచ్చని అన్నారు. దాదాపు పక్షం రోజులు క్రితం మృతి చెందినట్లు ఆనవాళ్ల బట్టి తెలుస్తుందని తెలిపారు. హత్య లేక ఆత్మహత్య అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వం వైద్యశాలకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వెయ్యి మంది ఎస్‌జిటిలకు కౌన్సిలింగ్

24 గంటలూ కౌన్సిలింగ్ ప్రక్రియ

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మూడో రోజూ గురువారం ఎస్‌జిటిల బదిలీలకు కౌన్సిలింగ్‌ను డిఇఒ ఎ.కిరణ్‌కుమార్ ప్రారంభించారు. సీనియారిటీ జాబితాలోని 1301 నుంచి 2300 వరకు గల ఉపాధ్యాయులను హాజరుపరిచారు. ప్రక్రియలో ఎటువంటి సమస్యలు లేకుండా, సులువుగా నిర్వహించడం కోసం ప్రతి 500కు ఒక స్లాట్ ఏర్పాటు చేశారు. దీనితో స్లాట్ రోజంతా ఉపాధ్యాయులు ఎదురు చూడకుండా వారి స్లాట్‌కు కేటాయించిన సమయంలో హాజరు కావడం వారికి వెసులుబాటు కలిగింది. అయితే రాష్ట్ర స్థాయి అధికారులు జాయింట్ డైరెక్టర్ అబ్రహం, డిఇఒ కిరణ్ కుమార్ తో పాటు డిసిఇబి సెక్రటరీ ఎం శ్రీనివాసరావు, ఎంఇఒ కిషోర్ బాబు, ఉమ్మడి జిల్లా కు చెందిన ఎంఇఒలు, సిబ్బంది 24 గంటలూ కౌన్సిలింగ్ ప్రాంగణం లోనే గడుపుతున్నారు. అక్కడే అల్పాహారం, భోజనం వంటి కార్యకలాపాలు ముగించుకొని త్వరితగతిన కౌన్సిలింగ్ పూర్తి చేయడానికి చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. పగటి పూట కౌన్సిలింగ్ చేపట్టి రాత్రి వేళల్లో మినహాయింపు ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలు సూచించినప్పటికి సకాలంలో షెడ్యూల్ ప్రకారం ప్రక్రియ ముగించాలని అధికారులు ప్రకటించారు. ఇదిలా ఉండగా కౌన్సిలింగ్ కు హాజరయ్యే ఉపాధ్యాయులకు సహాయ సహకారం అందించడానికి ఆ ప్రాంగణం లో ప్రధాన ఉపాధ్యాయ సంఘాలు షామియానాలు ఏర్పాటు చేసి తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించడం విశేషం. కౌన్సిలింగ్ ప్రక్రియలో అధికారులతో పాటు రోజంతా ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొంటున్నారు.

నేడు మిగిలిన వారందరికీ కౌన్సిలింగ్

శనివారం మిగిలిన ఎస్జీటీలకు కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు డిఇఒ కిరణ్ కుమార్ ప్రకటించారు. ఫైనల్ బదిలీ జాబితాలోని 2301 నుంచి 3555 వరకు ఉన్న ఉపాధ్యాయులు ఉదయం, 9గంటలకు పాత జడ్ పి కార్యాలయం వద్దకు హాజరు కావాలని ఆయన తెలిపారు. స్పెషల్ పాయింట్స్, స్పౌజ్ పాయింట్స్ మరియు ప్రిఫరెన్షియల్ క్యాటగిరి కింద దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులు వారి ఎస్సార్ (సర్వీస్ పుస్తకం) తప్పనిసరిగా తీసుకొని రావాలని పేర్కొన్నారు.

ఉత్తమ డ్రైవర్లకు సత్కారం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రశంసాపత్రాలు అందజేస్తున్న డిటిసి సుశీల

ప్రకాశం జిల్లా పరిధిలోని ఐదు డిపోలలో ఉత్తమ ఇంధన పొదుపు సాధించిన డ్రైవర్లు, అధిక టార్గెట్ ఆదాయం సాధించిన కండక్టర్లను శుక్రవారం నాడు అధికారులు సత్కరించారు. శుక్రవారం నాడు ఒంగోలు ఆర్‌టిసి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో డీటీసీ సుశీల ముఖ్యఅతిథిగా హాజరై ప్రశంసాపత్రాలతో వారిని సత్కరించారు. జిల్లా ప్రజా రవాణాధికారి జి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో పలువురు మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక అరవింద హాస్పిటల్ వైద్యులు డాక్టర్ హనుమంతరావు కూలింగ్ వాటర్ క్యాన్లను అందించారు. కార్యక్రమంలో కనిగిరి, పొదిలి, మార్కాపురం, గిద్దలూరు డిపో మేనేజర్లు, డిఇ సివిల్, ఏటియం (కమర్షియల్) మరియు అన్ని డిపోల ట్రాఫిక్, గ్యారేజ్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణాలు కాపాడొచ్చు..

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రక్తదానంతో ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒంగోలు రీజనల్ మేనేజర్ వెల్లంకి శ్రీనివాసరావు తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి 70 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా శుక్రవారం ఒంగోలు రీజనల్ కార్యాలయంలో రెడ్ క్రాస్ సహకారంతో రక్తదాన శిబిరం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్లు వేదం రాజేష్ బాబు, కె.రామారావు, ఆర్‌బిఒహెచ్ఆర్ మేనేజర్ జెఎస్‌ఎవిఎస్ నళినీకాంత్, ఎస్‌బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ కోశాధికారి ఆదినారాయణ, బ్యాంక్ ఉద్యోగులు, ఖాతాదారులు, ప్రజలు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం

ప్రజాశక్తి-మద్దిపాడు

మద్దిపాడులోని శ్రీ వెంకటేశ్వర్లు స్వామి వారి దేవస్థానంలో స్వామి కళ్యాణ మహోత్సవం శుక్రవారం వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎన్. విజయ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అధికారులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో తహశీల్దారు ఆదిలక్ష్మి, ఆర్ఐ రమణయ్య, మాజీ సర్పంచ్ ఉప్పుగుండూరి నాగేశ్వరావు, టిడిపి గ్రామ అధ్యక్షులు రఘు, శుద్ధపల్లి నరసింహారావు, శుద్ధపల్లి అనీల్ పాల్గొన్నారు.

కార్గో బుకింగ్ కౌంటర్లు ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

పెరిగిన ప్రజాదరణ, మార్కెట్ అవసరాలకు కనుగుణంగా ఒంగోలు కార్గో విభాగంలో బుకింగ్ కౌంటర్లు ఆధునీకరణ పనులు పూర్తిచేసి, కొత్త కౌంటర్లను శుక్రవారం నాడు ఆర్.యం. జి.సత్యనారాయణ, ఒంగోలు డి.యం డి.శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా బుకింగ్ కోసం వచ్చిన కస్టమర్‌లతో ఆర్.యం సమస్యలడిగి తెలుసుకున్నారు. బుకింగ్ కోసం వచ్చిన కస్టమర్లకు వాహనాలు నిలుపుకొనే ఏర్పాటు చేస్తూ పలు సూచనలు చేశారు. మేస్త్రీలు కస్టమర్లతో అణుకువగా వ్యవహరించాలన్నారు. డెలివరీ సులభంగా ఇచ్చేందుకు వీలుగా తగు ఏర్పాట్లు చేయాలని సివిల్ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో కనిగిరి,పొదిలి, మార్కాపురం, గిద్దలూరు డిపో మేనేజర్లు పాల్గొన్నారు.

పాలుట్లలో పెద్దపులి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని పాలుట్ల గిరిజన గూడెం పరిసరాల్లో పెద్దపులి సంచరిస్తోంది. నల్లమల అటవీ ప్రాంతంలో పులులకు ఆహారం, తాగునీరు దొరకకపోవడంతో జనావాసాల్లోకి వస్తున్నాయి. ఇటీవలనే గంజివారిపల్లి, కొలుకుల సమీపాల్లో వారం రోజుల పాటు పెద్దపులి సంచరించింది. దీంతో ఆ పరిసర గ్రామాల ప్రజలు భయాందోళన చెందారు. పొలాలకు వెళ్లడానికే జంకారు. సాగులో ఉన్న పంటలకు రాత్రులందు నీటి తడులు పెట్టడం కూడా మానుకున్నారు. ఈ ఘటన మరువక ముందే ఏకంగా పెద్దపులి గత రెండు రోజులు నుంచి పాలుట్ల గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో సంచరించడంతో పాటు అక్కడి గిరిజనుల్లో తీవ్ర భయాందోళన నెలకొంది.

పులి సంచారంతో గిరిజనుల్లో వణుకు..

పాలుట్ల గిరిజనులు ప్రధానంగా పశుపోషణ, దినసరి అటవీ సంపద సేకరణ మీద ఆధారపడి జీవిస్తున్నారు. అయితే పులి సంచారంతో పశువులను మేతకు తీసుకెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. ఎప్పుడు ఎక్కడి నుంచి పులి దాడి చేస్తుందోననే భయంతో గిరిజనులు పాలుట్ల గిరిజన గూడెంలోనే ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని జీవిస్తున్నారు. పశువులే కాదు, మానవులకూ ఈ జంతువు ముప్పుగా మారే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వైద్య సేవలు పొందాలంటే..

పాలుట్ల ప్రాంతం రహదారి, కమ్యూనికేషన్ సదుపాయాల విషయంలో ఇప్పటికే వెనుకబడి ఉంది. ఇలా పులి సంచరిస్తుంటే అత్యవసర సేవలు మరింత కష్టతరంగా మారుతున్నాయి. అర్ధరాత్రి ఎవరికైనా అనారోగ్యంపాలై తక్షణ చికిత్స అవసరం అయితే మైదాన ప్రాంతానికి ఎలా వెళ్లాలని మదన పడుతున్నారు. రాత్రులందు అడవిలో నడవాలంటే ప్రాణాలను పణంగా పెట్టాల్సిందేనంటూ వాపోతున్నారు. చిన్న జాప్యం పెద్ద నష్టానికి దారి తీస్తుందంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి గిరిజనులకు రక్షణ కల్పించాలి. పులిని పట్టేందుకు ప్రత్యేక బందాలను పంపాలని, అవసరమైతే మరింత నిఘా పెంచాలని కోరుతున్నారు.

భయాందోళనలో గిరిజనులు

అటవీ శాఖ జాగ్రత్తలు..

ఈ సందర్భంగా స్పందించిన అటవీశాఖ అధికారులు పులి సంచారం నిజమేనన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అడవిలోకి ఒంటరిగా వెళ్లొద్దని, శబ్దాలు చేస్తూ గుంపులుగా వెళ్లాలని చెప్పారు. పులి కనిపించినప్పుడు పరిగెత్తకుండా మంటలు, కేకలు వేయాలన్నారు. భయంతో పరుగులు పెడితే అది ప్రాణాలకు ప్రమాదం అని హెచ్చరిస్తున్నారు. సూచనలు ఇవ్వడమే కాకుండా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలంటూ గిరిజనులు కోరుతున్నారు. పులిని గుర్తించి బోనులో పట్టుకుని తిరిగి దట్టమైన అడవిలో వదిలే ప్రయత్నాలు ప్రారంభించాలని కోరుతున్నారు.

పులి దాడిలో మృతిచెందిన ఓ ఎద్దు

పులి దాడిలో రెండు ఎద్దులు మృతి

యర్రగొండపాలెం మండలంలోని పాలుట్ల గిరిజన గూడెంలో శుక్రవారం తెల్లవారుజామున పులి దాడిలో రెండు ఎద్దులు మృతి చెందాయి. దాడి సమయంలో గూడెంలోని సచివాలయం పక్కనే ఉన్న దొడ్డిలో పశువులు సేద తీరుతున్నాయి. పులి హఠాత్తుగా దాడి చేయడంతో రెండు ఎద్దులు చనిపోయాయి. మిగతా పశువులకు కూడా ముప్పు పొంచి ఉండగా.. గ్రామస్థులు కేకలు వేయడంతో పులి అక్కడి నుంచి పారిపోయింది. ఈ ఎద్దుల విలువ సుమారుగా రూ.70 వేలు ఉంటుందని నష్టపోయిన రైతు సేవ నాయక్ తెలిపారు. ప్రభుత్వం తమకు ఆర్థిక సహాయం చేయాలని కోరారు.

చీరాలలో ఫిషింగ్ హార్బర్ లేనట్లేనా.?

- చినగంజాం వద్ద గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ వచ్చేనా.?
- అయోమయంలో మత్స్యకారులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని చీరాల వాడరేవులో రూ.450 కోట్లతో ఫిషింగ్ హార్బర్ రెండేళ్ల క్రితం మంజూరైంది. 2023 మే 15న అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన కూడా చేశారు. ఇందుకోసం వాడరేవు సముద్రపు ఒడ్డున ఉన్న 19 ఎకరాల భూమిని హార్బర్ కోసం కేటాయించారు. గతంలోనే టెండర్లు కూడా ఖరారయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో హార్బర్ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నట్లు చెప్పారే తప్ప పనులు చేపట్టలేదు. నాబార్డు నిధుల మంజూరుతో పాటు రాష్ట్రం వాటా నిధుల విడుదలలో జరిగిన జాప్యం కారణంగా ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిధులు సర్దుబాటయ్యే పరిస్థితి లేకపోవడంతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణ వ్యయాన్ని మూడో వంతుకు కుదించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా లోకాస్ట్ ఫిషింగ్ హార్బర్ నిర్మాణం కోసం నూతన ప్రతిపాదనలు చేశారు. ఈ మేరకు నిపుణుల బృందం చీరాల వాడరేవు తీరప్రాంతంలో పరిశీలన జరిపారు. వాడరేవు సమీపంలో ఉన్న ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్ కాలువను పడవల రాకపోకలకు అనుకూలంగా విస్తరించి.. జెట్టీల నిర్మాణాలు జరపడం ద్వారా ఫిషింగ్ హార్బర్ నిర్మాణం ఖర్చు సగానికి తగ్గించవచ్చని ప్రతిపాదించారు. ఇలా చేయడం వల్ల నిర్మాణ వ్యయం రూ.200 కోట్లకు తగ్గించవచ్చని అంచనా వేశారు.

చీరాల ఫిషింగ్ హార్బర్ పరిస్థితి ఇలా ఉండగా పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు తన నియోజకవర్గ పరిధిలోని చిన్నగంజాం సముద్ర తీర ప్రాంత అభివృద్ధి కోసం గ్రీన్‌ఫీల్డ్ పోర్టు, షిప్ మేకింగ్ యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశారు. గతంలో ఈ ప్రాంతంలోని మోటుపల్లి కేంద్రంగా నౌకల ద్వారా భారీగా ఎగుమతులు, దిగుమతులు, జరిపారు. ప్రముఖ వర్తక కేంద్రంగా మోటుపల్లి విరాజిల్లింది. ఈ నేపథ్యంలో చిన్నగంజాం సముద్రతీరం పోర్టు, నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటుకు అనువైనదని, ఇందుకు కావలసిన భూములు అందుబాటులో ఉన్నాయని పేర్కొంటూ కేంద్రానికి నివేదిక పంపారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం సాధ్యాసాధ్యాలపై క్షేత్రస్థాయిలో అధ్యయనం నిర్వహించి ఓడల తయారీ పరిశ్రమకు అన్ని అనుకూలతలు ఉన్నాయంటూ నివేదిక రూపొందించారు. ప్రముఖ షిప్ మేకింగ్ కంపెనీలు ఇక్కడ పోర్టు నిర్మాణానికి ఆసక్తి చూపుతున్నట్లు చెబుతున్నారు. చిన్నగంజాం ప్రాంతం భౌగోళికంగా పోర్టు నిర్మాణానికి అనువుగా ఉండటంతో పాటు సముద్ర రవాణా అభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొంటున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి చిన్నగంజాం మండలంలో కేంద్రప్రభుత్వ సాల్ట్ కమిషన్ ఆధీనంలో ఉన్న 2,486 ఎకరాల ఉప్పు భూములను సర్వే చేసి ఆ భూమి ప్రస్తుత పరిస్థితిపై సమగ్ర నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సదరు ఉప్పు భూములను పరిశీలించి.. వాటికి మార్కెట్ ధరలను నిర్ణయించాలని అధికారులను ఆదేశించారు. ఉప్పు భూము ధర నిర్ధారణ అనంతరం ఈ భూములను రాష్ట్ర ప్రభుత్వ అధీనంలోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. బహుశా ఇక్కడ పోర్టు, నౌకా నిర్మాణ కేంద్రం కోసం ఈ భూములను తీసుకుంటారని భావిస్తున్నారు.

ఇప్పటికే బాపట్ల జిల్లాలోని నిజాంపట్నం వద్ద రూ.450 కోట్ల వ్యయంతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణంలో ఉంది. దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయి. నిజాంపట్నం సమీపంలోని చీరాల వాడరేవు వద్ద ఇదే తరహాలో మరో ఫిషింగ్ హార్బర్ ప్రతిపాదనలు ఉన్నాయి. దీన్ని లోకాస్ట్ ఫిషింగ్ హార్బర్‌గా నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నారు. ఈ లోపు వాడరేవు పక్కనే ఉన్న చినగంజాం సముద్రతీరంలో పోర్టు, నౌకానిర్మాణ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయి. దీనితో పాటు ప్రకాశం జిల్లా కొత్తపట్నం వద్ద మరో ఫిషింగ్ హార్బర్ ప్రతిపాదనలు వచ్చాయి. చినగంజాం వద్ద పోర్టు, నౌకానిర్మాణ కేంద్రం ఏర్పాటుకు ఎమ్మెల్యే ఏలూరి పట్టుదలతో ఉన్నారు. ఈ మేరకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలలో ఉన్న సదరు శాఖ మంత్రులను కలిసి విజ్ఞప్తి చేశారు. పోర్టులు, షిప్పింగ్ హార్బర్ల నిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల జరిపిన సమీక్షా సమావేశంలో ఈ అంశం ప్రస్తావించలేదు. పోర్టు నిర్మాణం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చివరికి ఏ ప్రతిపాదనలు కార్యరూపం దాలుస్తాయో అర్థం కాని పరిస్థితి నెలకొంది. జిల్లా పరిధిలో మూడు హార్బర్ల నిర్మాణం ఆచరణ సాధ్యమేనా.? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి.